


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 11-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 53 పేజీలు : 8 వెల : 1 రూపాయి





# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 11-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 53 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మహిళలకు 2 లక్షల వరకు
# వడ్డీలేని రుణం

బీజేపీ మేనిఫెస్టో విడుదల .. మహిళలు, విద్యార్థులకు వరాలు
గిరిజనులు, రైతుల కోసం ప్రత్యేకంగా పథకాలు.. .. సంక్షేమ రాష్ట్రంగా చత్తీస్‌ఘడ్



ఛత్తీస్‌గఢ్: బీజేపీ మేనిఫెస్టో విడుదల.. మహిళలు, విద్యార్థులకు వరాలు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. శనివారం రాయ్‌పూర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, సీఎం రమణ్‌సింగ్‌తో కలిసి సంకల్ప్ పాత్ర పేరుతో మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచారు. ప్రధానంగా మహిళలకు, విద్యార్థులకు వరాలు కురిపించారు. మహిళలకు రూ.2లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజనులు, రైతుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలను ప్రవేశ పెడతామన్నారు.

60 ఏళ్లు పైబడి.. భూముల్లేని పేదలకు నెలకు రూ. వెయ్యి చొప్పున పెన్షన్ ఇస్తామని తెలిపారు. అంబికాపూర్, జగదల్‌పూర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లో ఫిల్మ్ సిటీ నిర్మాణం, రాయ్‌పూర్, అటల్ నగర్, భిలై, దుర్గ్, రాజ్‌నంద్‌గావ్ క్లస్టర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

బీజేపీ హయాంలో ఛత్తీస్‌గఢ్ సంక్షేమ రాష్ట్రంగా మారిందన్నారు అమిత్ షా. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ సహా వివిధ పథకాలన్నీ అవినీతికి తావులేకుండా అమలు చేస్తున్నామని.. గత 15ఏళ్లలో

తరువాయి 2లో..

### ముఖ్య నేతలతో
## చంద్రబాబు భేటీ

మంత్రివర్గ విస్తరణపై సమాలోచనలు
ముస్లిం ఎమ్మెల్యేలకు భవిష్యత్‌లో మంచి అవకాశం



అమరావతి : సీనియర్ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు, ఎస్టీ, మైనారిటీ నాయకులతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. ఆదివారం జరగనున్న మంత్రివర్గ విస్తరణ, మండలి ఛైర్మన్ స్థానం భర్తీ, తాజా రాజకీయాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. ఫరూక్, శ్రావణ్‌లను మంత్రివర్గంలోకి తీసుకుంటున్న విషయాన్ని చంద్రబాబు వారికి వెల్లడించారు. మంత్రి

తరువాయి 2లో..

## అధికారంలోకి వచ్చాక బాక్సైట్ మైనింగ్ నిలిపివేస్తాం

- వైఎస్ చేసిన తప్పే చంద్రబాబు కొనసాగించారు
- బాధ్యతాయుతమైన మైనింగ్ పాలసీయే జనసేన లక్ష్యం
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
- జనసేన పార్టీలో చేరిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు



అమరావతి: ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లకుండా చూడటమే జనసేన పార్టీ లక్ష్యమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పర్యావరణం పరిరక్షించుకునే అభివృద్ధి ప్రస్థానానికి జనసేన కట్టుబడి ఉందని, 2019లో పార్టీ అధికారంలోకి వస్తే బాక్సైట్ మైనింగ్ నిలిపివేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉద్ధృతంగా మైనింగ్ జరుగుతున్నప్పుడు అదే పార్టీలో ఉండి దానిని వ్యతిరేకించిన వ్యక్తి పసుపులేటి బాలరాజు అని, అలాంటి వ్యక్తి జనసేనలోకి రావడం మనస్ఫూర్తిగా ఆనందం

తరువాయి 2లో..

## ప్రజాసంకల్పయాత్ర పునఃప్రారంభం

### గాయం నుంచి కోలుకున్న వైఎస్ జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రను నవంబర్ 12 నుంచి తిరిగి ప్రారంభించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ విమానాశ్రయంలో గత నెల 25న వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచించడంతో ఆయన పాదయాత్రకు స్వల్ప విరామం ప్రకటించారు.

గాయం నుంచి కోలుకున్న వైఎస్ జగన్ ముందుగా ప్రకటించిన విధంగా

తరువాయి 2లో..

### చిన్నోడివైనా అవకాశమిచ్చా..
## మంచిపేరు తేవాలి!

కిడారి శ్రవణ్‌కు చంద్రబాబు సూచన

అమరావతి: శాసనమండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్, కిడారి శ్రవణ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. మంత్రివర్గంలో అవకాశం ఇస్తున్నట్టు వారికి చెప్పారు. కేబినెట్ సహచరులతో పాటు జిల్లా నేతలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. కిడారి శ్రవణ్‌కు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. చిన్న వయస్కుడువైనా మంత్రిగా అవకాశం ఇస్తున్నామని, సద్వినియోగం చేసుకొని పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ముస్లిం మైనార్టీ

తరువాయి 2లో..

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

### స్వైన్ ఫ్లూ వ్యాధి గురించి
# భయపడాల్సిన పనిలేదు

- ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- దగ్గు, జ్వరం, జలుబు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి
- వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి పూనం మాలకొండయ్య వెల్లడి



అమరావతి: స్వైన్ ఫ్లూ వ్యాధికి కారణమవుతున్న హెచ్ వన్.. ఎన్ వన్ వైరస్ గురించి భయపడాల్సిన పనిలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి పూనం మాలకొండయ్య భరోసా ఇచ్చారు. సచివాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాదికన్నా నాలుగు నెలలు ముందుగా స్వైన్ ఫ్లూ కేసులు నమోదు అవుతున్నాయని ఆమె గుర్తుచేశారు. ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల అక్టోబరులోనే స్వైన్ ఫ్లూ కేసులు బయటపడుతున్నాయని వెల్లడించారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 21 వరకు, 223 కేసులు గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం 37 మంది స్వైన్ ఫ్లూ రోగులు పలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఆమె తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఈ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని బోధనాసుపత్రుల్లో ఈ వ్యాధి నిర్ధారణ కేంద్రాలు అందుబాటులో ఉంచినట్టు పూనం మాలకొండయ్య తెలిపారు. 80 ప్రాంతాల్లో ఇప్పటికే 352 మంచాలు, 66 వెంటిలేటర్లు, అవసరమైన మందులు అన్నీ సిద్ధంగా ఉంచామని, అవసరమైతే వాటి సంఖ్య పెంచడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆమె చెప్పారు. గత ఏడాదితో పోల్చుకుంటే స్వైన్ ఫ్లూ కేసుల సంఖ్య తగ్గాయన్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాలకన్నా ఏపీలో ఈ వ్యాధి తక్కువగా ఉందని, ప్రజలు భయపడాల్సిన పనిలేదని ఆమె సూచించారు. గత ఏడాది అక్టోబర్ 21 నాటికి 475 కేసులు నమోదుకాగా, ఈ సంవత్సరం 223కు తగ్గాయని గుర్తుచేశారు. స్వైన్ ఫ్లూ విస్తరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా 11,762 అవగాహనా క్యాంపులు నిర్వహించడంతో పాటు బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు,

తరువాయి 2లో..



రెండు రోజుల పాటు జరిగే భీమిలి ఉత్సవ్ కార్నివాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పలనర్సింహరాజు, అనంతరం వేదికపై ఉత్సవ్‌ను ప్రారంభించిన మంత్రి గంటా శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో ఎం.పి. హరి బాబు, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్. ఎంఎల్‌ఏలు పి శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ, వుడా సెక్రటరీ శ్రీనివాసరావు, డిఎల్ డి ఛైర్మన్ గాడు వెంకటప్పడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, భీమిలి ఎం.పి.పి యరబాల కృష్ణ వేణి, అనిల్ ప్రసాద్ , టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, జిల్లా తెలుగు మహిళా నాయకురాలు కురుమిన లీలావతి.

ఓటరు చీటీపైనే
## పోలింగ్ కేంద్రం మ్యాప్

జీహెచ్‌ఎంసీ పరిధిలో అమలుచేస్తామన్న దానకిశోర్

వార్త 2వ పేజీలో..







## మోదీ ప్రవర్తనతో దేశానికి సమస్య

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ ప్రవర్తన దేశంలో అనేక సమస్యలకు దారి తీసిందని సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించారు. మోదీ, అమిత్‌షా ఇద్దరూ కలిసి దేశాన్ని భ్రష్టు పట్టించే పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. గహ్లోత్‌తో భేటీలో దేశ రాజకీయాలతో పాటు తమ ఉమ్మడి అజెండాను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై కీలకంగా చర్చించారు. శనివారం సాయంత్రం అమరావతిలో కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గహ్లోత్‌తో భేటీ అనంతరం వారిద్దరూ కలిసి సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. తొలుత చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ చర్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీబీఐ, ఈడీ వంటి వ్యవస్థలు నిబంధనల్ని పాటించడంలేదన్నారు. ప్రమాదంలో పడిన దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను కాపాడి వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి నాయకులపై ఉందన్నారు. అత్యున్నత దర్యాప్తు సంస్థ సీబీఐ అవినీతిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని, దీనికి ప్రధాని నరేంద్ర మోదీ, భాజపాదే బాధ్యతన్నారు. ఆర్బీఐ కూడా



స్వయంప్రతిపత్తిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈడీ, ఐటీ వ్యవస్థలను ప్రత్యర్థులపై కక్షసాధింపులకు, రాజకీయ లబ్ధి పొందేందుకు వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెద్ద నోట్ల రద్దుతో సాధించిందేమీ లేదన్నారు. నోట్ల రద్దును స్వార్థం కోసమే చేశారు కాబట్టే ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కష్టపడి సంపాదించిన డబ్బుల కోసం ఏటీఎంల చుట్టూ తిరగాల్సిన

తరువాయి 2లో..

# సమస్యల పరిష్కారమే నగరదర్శిని లక్ష్యం

## ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నగరదర్శిని కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. నగరదర్శిని ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం విజయనగరం పట్టణం పరిధిలోని 37, 34వ వార్డుల్లో నగరదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు మెరుగైన పరిపాలన అందజేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు. అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా మున్ముందు జరగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చారిత్రక అవసరమన్నారు. పట్టణాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు.

ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. పురపాలక పరిధిలో అన్ని వార్డులకు కోట్లాదిరూపాయలు నిధులు మంజూరు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. నగరదర్శిని ద్వారా ప్రజలు తెలియజేస్తున్న సమస్యలకు ప్రాధాన్యతాక్రమంలో నిధులు మంజూరుచేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాపుకార్పొరేషన్ చైర్మన్ చలమల శెట్టి రామానుజన్, వైస్‌చైర్మన్ కనకల మురళీమోహన్, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాథ్, 37వ వార్డు కౌన్సిలర్ కంది మురళీనాయుడు, తెలుగుయువత అధ్యక్షుడు కర్రోతు వెంకటనర్సింగరావు, కౌన్సిలర్లు మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, గేదెల ఆదిబాబు, గొల్లకోటి గురునాధ్, పట్టణపార్టీ ఉపాధ్యక్షుడు తోలాపి మోహనరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండువ ప్రకాష్, ఎఎన్ఎం సత్యనారాయణ, కెల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు వేగవంతానికి చర్యలు

రోలుగుంట : మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంకు చర్యలు చేపట్టామని డివిజన్ పిఆర్‌డిఈ సిహెచ్.రామారావు, ఏఈ కె.శివసత్యనారాయణ చెప్పారు. ఈ మేరకు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జెపి.అగ్రహారంలో రూ.15లక్షలు, రోలుగుంటలో రూ.12లక్షలు, జె.నాయుడుపాలెంలో రూ.20లక్షలు ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలించామన్నారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కాంట్రాక్టర్లకు ఆదేశించినట్లు తెలిపారు.

## 16న మండల సర్వసభ్య సమావేశం

గొలుగొండ : ఈ నెల 16వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎం.వి.సువర్ణరాజు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయంలో 16వ తేదీ సాయంత్రం 2 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## 876 హెక్టార్లలో ఎండిన పంటలు

కొయ్యూరు : మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులకు 876 హెక్టార్లలో వరితో పాటు వివిధ పంటలు ఎండిపోయినట్టు గుర్తించామని మండల వ్యవసాయశాఖాధికారి విజయలక్ష్మి తెలిపారు. మండలంలో 3,600 హెక్టార్లలో వరి పంట సాగవ్వగా 631 హెక్టార్లలో ఎండిపోయిందన్నారు. మరో 139 హెక్టార్లలో వేసిన బర్లీ పొగాకు, పత్తి పంటలకు నష్టం వాటిల్లగా మిగిలిన వంద హెక్టార్లలో వేసిన అపరాల పంటలు పాడయ్యాయని చెప్పారు. ఈ మేరకు పంట నష్టంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపామని ఏఒ విజయలక్ష్మి తెలిపారు.

## కశింకోటలో సీతారాంకు బ్రహ్మారధం

### అడుగడుగునా ప్రజాలు నీరాజనం





కశింకోట : అనకాపల్లి నియోజక వర్గ ప్రజలు తమకు ఎలాంటి కష్టం వచ్చినా తనకు ఒక ఫోన్ కాల్ చేస్తే క్షణాల్లో ఆ సమస్య పరిష్కారానికి గాను బాధితుడి ఇంటి ముందు ఉంటానని జనసేన పార్టీ నియోజక వర్గ నాయకులు కొణతాల సీతారాం హామీ ఇచ్చారు. కశింకోట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జనసేన కార్యాలయాన్ని శుక్రవారం రాత్రి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజులు జనసేనవే అన్నారు. ఆ భయం తోనే కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పవన్ పేరు చెబితే వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఎలా ఆదేశిస్తే అలా నడుచుకోవడమే తన కర్తవ్యం అన్నారు. వలస పాలకుల చేతిలో మోసపోయి, కుటుంబ పాలనతో వేసారిపోయిన ప్రజలు జనసేనకు మద్దతుగా నిలిస్తే అభివృద్ధి అనేది ఎలా ఉంటుందో తెలుస్తుందన్నారు. పేదరికం విలువ తనకు తెలుసునని అందుకే విద్య, వైద్యం, ఆకలి అనే నినాదంతో ముందుకు సాగుతున్నానని చెప్పారు. జనసేన కార్యకర్తలు బేధాలు లేకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా కశింకోట ప్రజలు సీతారాంకు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూల మాలలు వేసి, హారతులిచ్చి స్వాగతం పలికారు. అలాగే గుర్రం జాషువా కాలనీ వాసులు కోరిక మేరకు అక్కడ సమస్యల పరిష్కారానికి సీతారాం హామీ ఇచ్చారు. ఇకపోతే సీతారాం లేకపోతే అనకాపల్లిలో జనసేన ఇలా ఉండేది కాదని ఆ పార్టీ జనసేన నాయకులు గల్లా కొండలరావు చెప్పడంతో కార్యకర్తల హర్షధ్వానాలకు అదుపు లేదు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామరాజు, కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, వెల్లంకి గోవిందు, గణేష్, మళ్ల రాజా, సురేష్ రంగా, దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకానా మీ అలసత్వం...ఇకపై చెల్లదు: వైయస్సార్ పార్టీ నేత చిన్నశ్రీను



విజయనగరం: న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేసి భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డు విమానాశ్రయం ఏర్పాటుకు రైతులు ఇచ్చిన భూములకు పరిహారం చెల్లించాలని వైయస్సార్ పార్టీ నేత మజ్జిశ్రీనివాసరావు డిమాండ్ చేశారు.శనివారం రైతులతో కలిసివెళ్లి కలక్టరు కార్యాలయంలో జాయింట్ కలక్టరుకు వినతిపత్రం అందజేశారు. 2015లో రాష్ట్రప్రభుత్వం భూసేకరణ చేసిన 2,013 ఎకరాలు భూయజమానులకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇటీవల జారీ చేసిన తీర్పు ప్రకారం కంచేరు, బైరెడ్డిపాలెం, దిబ్బలపాలేం, తూడెం గ్రామాల భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు 28లక్షల చొప్పున పరిహారంగా చెల్లించాలని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం భూసేకరణకు 2015లో ప్రాధమిక నోటిఫికేషన్ ఇచ్చింది. పై గ్రామాలలో గల రైతులు తమ విలువైన అసైన్డు భూములు ఇవ్వడానికి అప్పట్లో నిరాకరించారు. ఈ భూములు ఇస్తే తాము జీవనోపాధి కోల్పోతామని రైతులు భూసేకరణకు వ్యతిరేకించి ఉద్యమించారు. ప్రభుత్వం వీరందరికీ పట్టాభూములతో సమానంగా నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు అధికారులు హామీ ఇవ్వడంతో వారు ముందుకు వచ్చారు. భూసేకరణ అనంతరం ఈ రైతులకు కేవలం ఎకరాకు రూ ॥ 12,50,000/- లు పరిహారంగా ప్రభుత్వం నిర్ణయించినందున రైతులు తమకు అన్యాయం జరిగిందని జీవో నెంబరు 259/16 ప్రకారం తమ భూములకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించారు. ఇటీవల న్యాయస్థానం తీర్పును వెల్లడిస్తూ ఎకరాకు రూ॥ 28,00,000/- చొ॥న రైతులకు 6వారాలు లోగా చెల్లించి ఆతరువాతే భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయ స్థానం వెలువడించిన తీర్పును అమలు చేయాలని మజ్జి శ్రీనివాసరావు జాయింట్ కలక్టరును కోరారు. జాయింట్‌కలక్టరును కలసిన వారిలో భోగాపురం మాజీ ఏ.ఎం.సి.చైర్మెన్ ఉప్పాడ సూర్యనారాయణ, వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు కె.శ్రీనివాసరాజు, మాజీ జెడ్పీటీసి బైరెడ్డి ప్రభాకరరెడ్డి, వైసిపి నాయకులు సుధాకర్, పి.రాంబాబు, డి.శ్రీనివాసరాజు, రామ్మూర్తి, అప్పలనారాయణ, రమణ తదితరులున్నారు.మెంటాడ మండలంలో గల సమస్యలను ఆ మండల ప్రజలుతో కలిసి వెళ్లి సమస్యలును పరిష్కరించాలని జాయింట్ కలక్టరును శ్రీనివాసరావు కోరారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం : మంత్రి అయ్యన్నపాత్రుడు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి అయ్యన్న దంపతులు

నాతవరం : గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినంద నీయమని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం గుమ్మిడిగొండ గ్రామంలో విశాఖ డెయిరి, కిమ్స్ ఐకాన్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంత్రి అయ్యన్న, సతీమణి పద్మావతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషి సగటు జీవన ప్రమాణంలో ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్య సేవలు అందకపోవడంతో మండల కేంద్రాలకు, పట్టణాలకు వెళ్లే గ్రామస్థులకు ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉం



మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

టుందన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్‌బాబు, ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు నందపల్లి వెంకటరమణ, విశాఖడెయిరి డైరెక్టర్ సూర్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ, వివిధ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మహిళలకు 2 లక్షల వరకు వడ్డీలేని రుణాలు

రమణసింగ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో మార్పులను తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రాన్ని నక్సల్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో సీఎం రమణ సింగ్ పాత్ర అద్భుతమని ప్రశంసలు కురిపంచారు. నైపుణ్య అభివృద్ధిపై చట్టం తీసుకువచ్చిన మొదటి రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ అన్నారు. మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో శనివారం రాత్రితో మొదటి విడత ఎన్నికల ప్రచారం ముగిసింది. 12న పోలింగ్ జరుగనుంది. శుక్రవారం కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేయగా.. శనివారం బీజేపీ ప్రజల ముందు ఉంచింది. అలాగే బీజేపీ, కాంగ్రెస్ నేతలు హోరాహోరీగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ, ప్రధాని మోదీ ప్రచారం నిర్వహించగా.. శనివారం లోర్మి ప్రాంతంలో బీజేపీ తరపున ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చాక బాక్షైట్ మైనింగ్ నిలిపివేస్తాం

కలిగించిందని అన్నారు. శనివారం ఉదయం విజయవాడ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు జనసేనలో చేరారు. ఆయనకు పవన్ కల్యాణ్ పుష్పగుచ్ఛం ఇచ్చి, జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రారంభించినప్పుడు పెద్దస్థాయి, అనుభవం ఉన్న నాయకులు లేరు. అంతా యువకులే. మన ఆశయాలు బలంగా ఉంటే విలువలు ఉన్న నాయకులు వస్తారని ఆనాడు ముందడుగు వేశామన్నారు. ఆ ఆశయమే ఈరోజు నాదెండ్ల మనోహర్, పసుపులేటి బాలరాజు తదితర ముఖ్య వ్యక్తులను మన పార్టీలో చేరేలా చేసిందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడమే మన ముఖ్యోద్దేశంగా పార్టీ కదిలిందన్నారు. ఇటీవల పాడేరులో పర్యటించినప్పుడు సుమారు 150 మంది ప్రజాప్రతినిధులను గిరి ప్రాంతానికి తీసుకవెళ్లి అక్కడ ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా వివరించామన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి బాలరాజు ఎంతగా కృషి చేశారో తనకు తెలుసన్నారు. అలాంటి బాలరాజు నేడు జనసేన పార్టీలో చేరడానికి ముందుకు రావడం ఎంతైనా ముదావహమన్నారు. ఆయన సూచనలు, సలహాలు గిరి ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి మరింత శక్తినిస్తుందని తెలియజేశారు.

### ముఖ్య నేతలతో చంద్రబాబు భేటీ

పదవి ఆశించిన నేతలను ఈ సందర్భంగా సీఎం బుజ్జగించనున్నారు. శాఖల మార్పులు-చేర్పుల అంశం కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కీలకమైన వైద్యారోగ్య శాఖ బాధ్యతలు కొత్త మంత్రికి ఇవ్వాలా? లేక సీనియర్ మంత్రికా? అనే అంశంపై తర్జన భర్జన జరుగుతోంది. మండలి ఛైర్మన్ స్థానానికి పరిశీలనలో షరీఫ్, రెడ్డి సుబ్రమణ్యం పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మంత్రి పదవి ఆశించిన ఎమ్మెల్యే చాంద్ భాషాతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మంత్రి వర్గ విస్తరణ కోసం విజయవాడకు రానున్న గవర్నర్ నరసింహన్‌తో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. ఆదివారం ప్రజావేదికలో మంత్రుల ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ హైదరబాద్‌కు తిరుగు పయనమవనున్నారు. టీడీపీ ముస్లిం మైనార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించే విషయంలో జాప్యం జరగడానికి గల కారణాలను చంద్రబాబు వివరించారు. ముస్లిం ఎమ్మెల్యేలకు భవిష్యత్‌లో మంచి అవకాశాలిస్తామని సీఎం హామీ ఇచ్చారు. జాతీయస్థాయిలో మోదీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి ముస్లింలను సమీకరించుకొని వెళ్లాలని చంద్రబాబు టీడీపీ ముస్లిం మైనార్టీ నేతలకు సూచించారు.

## ప్రజాసంకల్పయాత్ర పునఃప్రారంభం

ఇచ్చాపురం వరకు తన పాదయాత్రను కొనసాగిస్తారని రఘురాం వెల్లడించారు. ఈ నెల 12 న విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గం మక్కువ నుంచి పాదయాత్ర పున: ప్రారంభం కానుందని పేర్కొన్నారు.

## స్వైన్ ఫ్లూ వ్యాధి గురించి భయపడాల్సిన పనిలేదు

విమానాశ్రయాల్లో 4,16,565 మందికి పరీక్షించినట్టు ఆమె తెలిపారు. వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు రద్దీగా ఉండే అన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా స్వైన్ ఫ్లూ కేసు నమోదైతే అక్కడ 5 కిలోమీటర్ల పరిధిలో వ్యాధి వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నారు. మెప్మా, డ్వాక్రా గ్రూపుల ద్వారా పాఠశాలలు, కాలేజీల్లో స్వైన్ ఫ్లూ పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి గ్రామంలో చంద్రన్న సంచార చికిత్సా వాహనాల ద్వారా ప్రచారం చేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని పూనం మాలకొండయ్య వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన క్యాంపుల్లో 1,90,905 మంది పాల్గొన్నారని ఆమె తెలిపారు. వ్యాధి సోకకుండా తరచూ సబ్బుతో చేతులు కడుక్కోవడం, దగ్గేటప్పుడు, తుమ్ములు వచ్చేటప్పుడు గుడ్డ అడ్డుగా పెట్టుకోవడం, నీరుబాగా తాగడం, పౌష్టికాహారం తీసుకోవడం, అనుమానం వస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధి విస్తరించకుండా అడ్డుకోవచ్చని పూనం మాలకొండయ్య సూచించారు. వరుసగా మూడు రోజులు జ్వరం, దగ్గు, జలుబు ఉంటే సమీపంలోని ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకుని, తగిన చికిత్స పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## చిన్నోడివైనా అవకాశమిచ్చా.. మంచిపేరు తేవాలి!

నేతలతో సీఎం భేటీ అయ్యారు. వారికి కీలక పదవులు ఇస్తూ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్ఎండీ ఫరూక్‌కు ఇప్పటికే మంత్రి పదవి ఖరారు కాగా.. శాసనమండలి ఛైర్మన్‌గా షరీఫ్, అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా కదిరి ఎమ్మెల్యే చాంద్ బాషాను ఖరారు చేశారు. మంత్రిగా రేపు ప్రమాణస్వీకారం చేయనున్న ఫరూక్ శాసనమండలి ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. తెదేపా ముస్లిం మైనార్టీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయిన చంద్రబాబు వారికి మంత్రి వర్గంలో చోటుకల్పించే విషయంలో జాప్యం జరగడానికి కారణాలను వివరించారు. మంత్రి పదవులు ఆశించినా రాని ముస్లిం ఎమ్మెల్యేలకు భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటానికి మద్దతుగా ముస్లింలను సమీకరించుకొని వెళ్లాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.

## మోదీ ప్రవర్తనతో దేశానికి సమస్య

దారుణపరిస్థితి ఏర్పడిందన్నారు. రూ.2వేల నోటు తేవాలని తాను చెప్పలేదని, డిజిటల్ కరెన్సీ అమలుచేయాలని మాత్రమే చెప్పానని స్పష్టంచేశారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తామని చెప్పిందన్నారు.

**చాలామంది నేతల్ని కలిశా..**

దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడంతో నిరుద్యోగం పెరిగిందన్నారు. వ్యవసాయం సంక్షోభంలో పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారన్నారు. దేశంలో సెక్యులర్ స్ఫూర్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తంచేశారు. అందరిలో అసహన వాతావరణం వ్యక్తమయ్యే పరిస్థితులువచ్చాయన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిపైనా, మీడియా, కంపెనీలు, రాజకీయ నాయకులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

19 లేదా 20తేదీల్లో మమతతో భేటీ..

దేశాన్నికాపాడుకోవడమే లక్ష్యంగా భాజపాయేతర కూటమి ఏర్పాటుకు ముందుకొచ్చామన్న ఆయన ఇప్పటికే చాలామందితో మాట్లాడామన్నారు. త్వరలో దిల్లీలో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు. దేశ ప్రయోజనాలే పరమావధిగా తాను కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నన్నారు. అంతేతప్ప తనకెలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు, ఆశలు లేవన్నారు. అన్ని సమస్యలను పక్కనపెట్టి విశాల ప్రాతిపదికన అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నానన్నారు. ఇప్పటికే చాలామంది నేతలు తమతో కలిసి వచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. మమతా బెనర్జీతో ఈ నెల 19 లేదా 20 తేదీల్లో సమావేశమవుతానన్నారు. అనంతరం దిల్లీలో భాజపా వ్యతిరేక పార్టీలతో సమావేశమై ఎలాంటి కార్యాచరణ చేపట్టాలో నిర్ణయిస్తామన్నారు. భాజపాను ఓడించే దిశగా ఎలా ముందుకెళ్లాలనే దానిపై కీలకంగా చర్చిస్తామన్నారు.

## ఓటరు చీటీపైనే పోలింగ్ కేంద్రం మ్యాప్

### జీహెచ్ఎంసీ పరిధిలో అమలుచేస్తామన్న దానకిశోర్

హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో 15 నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి దానకిశోర్ వెల్లడించారు. ఈ నెల 12 నుంచి 19 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఈవీఎంలపై సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయిందని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో కొత్త ఓటర్ నమోదుకు 99,226 దరఖాస్తులు వచ్చాయని, వీటి పరిశీలన పూర్తికావస్తోందన్నారు. డిసెంబర్ 1 నుంచి ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సారి వినూత్న తరహాలో ఓటరు చీటీలపైనే పోలింగ్ కేంద్రం వివరాలను తెలిపే మ్యాప్ కూడా ఉంటుందని వెల్లడించారు. అలాగైతే దాన్ని చక్కగా వినియోగించుకొనే వీలు ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో 3566 పోలింగ్ స్టేషన్‌లున్నాయని, ఒక్కో పోలింగ్ బూత్‌లో పద్నాలుగు వందల ఓట్లు ఉంటాయన్నారు. ఇంకా అదనపు ఓట్లు ఇచ్చే అవకాశం ఉన్నందున వారికి అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.


# విజయభాను

## సంపాదకీయం

### శాంతిచర్చలే ప్రధానం

ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతిని నెలకొల్పేందుకు మాస్కోలో సమావేశం జరగడం ఒక ముందడుగుగా చెప్పుకోవచ్చు. ఈ సమావేశానికి తాలిబన్ ప్రతినిధి బృందం కూడా హాజరుకావడం విశేషం. ఈ సమావేశం ఏదో ఒక అజెండాపై చర్చ జరపడానికి ఉద్దేశించినది కాదు. స్తబ్ధతను తొలిగించి ఇరు పక్షాలను చర్చల వైపు నడిపించడానికి ఉద్దేశించింది. ఆ మేరకు ఈ ప్రయత్నం సఫలమైందనే చెప్పవచ్చు. ఆఫ్ఘనిస్థాన్‌లోని కనీసం సగభాగం తాలిబన్ల ప్రాబల్యంలో ఉన్నది. తాలిబన్లను నిర్వీర్యం చేయడం సాధ్యం కాదనే గ్రహింపు కలిగిన నేపథ్యంలో చర్చల్లోకి దింపడం తప్ప ప్రత్యామ్నాయం లేదనే అభిప్రాయం బలపడుతూ వస్తున్నది. ఇటీవలి కాలంలో తాలిబన్ల దాడులు పెరిగాయి. వేలాది సైనికులను మోహరించి గెలువని యుద్ధాన్ని కొనసాగించడమేమిటనే ఆలోచనలో అమెరికా ఉన్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అదే ధోరణిలో ఉన్నారు. అయితే ఆఫ్ఘనిస్థాన్ ఉన్నది అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వమని అందువల్ల వారితో తాము చర్చలు జరుపబోమని తాలిబన్లు అభ్యంతరం చెబుతున్నారు. నేరుగా అమెరికాతోనే చర్చలు జరుపుతామని అంటున్నారు. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వానికి గట్టి మద్దతు ఇస్తున్న అమెరికా, భారత్ తాలిబన్లతో చర్చలపై ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ ప్రమేయం లేకుండా నేరుగా తాలిబన్లతో చర్చలు జరుపడానికి భారత్ సంకోచిస్తున్నది. ఈ నేపథ్యంలో రష్యా ఎంతో ప్రయత్నించి భిన్నపక్షాలను సమావేశానికి హాజరయ్యేలా చేసింది. అయితే ఇవేవీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాలు కాదు. లాంఛనంగా తమ అంగీకార సూచనగా ఏదో ఒక స్థాయి ప్రతినిధులను పంపించాయి. భారత్ మాజీ దౌత్యవేత్తలను అనధికార బృందంగా పంపితే, అమెరికా అక్కడి రాయబార కార్యాలయం నుంచి ఒక అధికారానికి పరిశీలకునిగా పంపించింది. ఇతర దేశాలు కొంచెం దిగివచ్చినా, చర్చలు ఒక దశకు వచ్చేవరకు ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులు, తాలిబన్ బృందం ఒకే వేదికపై కూర్చోవడం సాధ్యం కాదు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అధికార ప్రతినిధులు హాజరుకావడానికి బదులుగా, ఆ ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి శాంతి మండలి సభ్యులు హాజరయ్యారు. ఈ రెండు వర్గాలు ఒకే వేదిక మీదికి రావడం మొదటిసారి. ఏ షరతులు లేకుండా శాంతి చర్చలు జరగాలని దేశాధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ కోరుకుంటున్నారని శాంతి మండలి సభ్యులు తాలిబన్ బృందానికి వివరించారు. కానీ తమ దేశం నుంచి అమెరికా సైనికులను ఉపసంహరించుకోవాలనేదే తాలిబన్ల ప్రధాన డిమాండ్‌గా ఉంటున్నది. అమెరికాకు, రష్యాకు ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ, తాలిబన్లను చర్చల్లో దింపి శాశ్వత శాంతి సాధించాలనే విషయంలో ఏకాభిప్రాయం ఉన్నది. బహిరంగ చర్చలకు అనేక అభ్యంతరాలు ఉన్నందున, లోపాయికారిగా వివిధ పక్షాలు తాలిబన్లతో ఏదో ఒకస్థాయిలో అవగాహనకు రావడమో, మంతనాలు జరపడమో సాగిస్తూనే ఉన్నాయి. తాలిబన్లు ఖతర్ రాజధాని దోహాలో కార్యాలయాన్ని నెలకొల్పుకొని వివిధ దేశాలతో సంబంధాలు నెరపుతున్నారు. సౌదీ అరేబియా, టర్కీ, ఇరాన్ తదితర దేశాలతో గోప్యంగా చర్చలు సాగుతున్నాయి. అమెరికా కొన్నేండ్లుగా తాలిబన్లతో చర్చల కోసం ప్రయత్నిస్తున్నది. అధ్యక్షుడు ట్రంప్ ఒకవైపు ఆఫ్ఘనిస్థాన్‌లో సైనికుల సంఖ్యను రెట్టింపు చేసి, మరోవైపు తాలిబన్లతో చర్చల కోసం తన ప్రతినిధి జాల్మే ఖలీల్‌జాద్‌ను పంపిస్తూనే ఉన్నాడు. ఇటీవలి కాలంలో ఖలీల్ జాద్ తాలిబన్లతో రెండుసార్లు సంప్రదింపులు జరిపాడు. మాస్కో సమావేశం తర్వాత, దోహాలో అమెరికా ప్రతినిధులతో చర్చించడానికి తాలిబన్లు అంగీకరించారు. మాస్కో సమావేశానికి చైనా, ఇరాన్, పాకిస్థాన్‌తో పాటు పదకొండు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఆఫ్ఘనిస్థాన్ పోరాటం ముగించడానికి ఒక విస్తృత అంగీకారం కుదిరిందనడానికి ఈ సమావేశం ఒక సూచిక. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వంతో తప్ప తాలిబన్లతో చర్చలు జరుపబోమనే విధానాన్ని అనుసరిస్తున్న భారత్ కూడా అనధికార బృందాన్ని మాస్కో సమావేశానికి పంపించడానికి కారణం, ఏదో ఒక రూపంలో శాంతి ప్రక్రియ సాగడం మంచిదనే. ఆఫ్ఘనిస్థాన్‌లో తలదూర్చిన ఏ దేశమూ చేతులు కాల్చుకోకుండా బయటపడలేదు. ఒకప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యం మాదిరిగానే సోవియెట్ యూనియన్ కూడా ఆఫ్ఘనిస్థాన్‌ను గెలువలేక తమ సేనలను ఉపసంహరించుకోవలసి వచ్చింది. ఇప్పుడు అమెరికా కూడా ఆ ఊబిలోంచి బయటపడే మార్గాన్ని అన్వేషిస్తున్నది. రష్యా తాలిబన్లకు సహకరిస్తున్నదనేది బహిరంగ రహస్యం. ఇక అమెరికా ఎంత పోరాడినా ఈ యుద్ధం ముగియదు. అందువల్ల శాంతిచర్చలు జరుపడం ఒక్కటే మార్గం. ఇరాక్ నుంచి బయటపడిన ఐసిస్ ఉగ్రవాదులు కూడా ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రవేశించారు.

## విశాఖపర్యాటకుల స్వర్గధామం డ్రంకెన్ మంకీ



విశాఖపట్నంః విశాఖ పర్యాటకులకు స్వర్గధామంగా డ్రంకెన్ మంకీ విలసిల్లాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వ్యాఖ్యానించారు. సాగరతీరం సోయగాలు, అరకు అందాలు, గిరి రమణుల సొగసులు పర్యాటకులను ఇట్టే ఆకట్టుకుంటాయని అన్నారు. అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య మరింతగా పెరగాల్సి వుందన్నారు. వారిని ఆకర్షించేందుకు అన్ని ప్రాంతాల వంటకాలతో అలరించాలని హోటల్ యాజమాన్యాన్ని సూచించారు. విశాఖ సాగర తీరం ఆర్కే బీచ్ ఎదురుగా శనివారం డ్రంకెన్ మంకీ హోటల్‌ను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆధునిక హోటళ్లు విశాఖకు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందరి మన్ననలు పొందే విధంగా ఆతిథ్యం వుండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టా పరదేశి యాదవ్, మాకిపల్లి రాజేశ్, వంకా నాగేశ్వరరావు, పీరుపల్లి రాజశేఖరం, బడే నర్సింగరావు, కె. అప్పలరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అన్నమాచార్య సంకీర్తన గానం



విశాఖపట్నం : అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్‌రోడ్డులో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహిం చిన అన్నమాచార్య సంకీర్తన అందరినీ ఆకట్టుకుంది. కుమారి ఆర్.అయ్యన్ ప్రణతి, పి.వి.ఎస్.ఎల్. హర్షితలు అన్నమాచార్య సంకీర్తనలు గానం చేసి సభికుల మన్ననలను పొందారు. పై సంకీర్తన కార్యక్రమానికి కీబోర్డుపై ఆర్. ఉదయ్ కుమార్, మృదంగంపై హరివంశి, తాళంపై ఎం. వెంకటరాజశేఖర్లు వాద్య సహకారం అందిం చారు. ఎ.అన్నపూర్ణ నేతృత్వంలో సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ జరిగింది. ఈ కార్య క్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్.మూర్తి, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్, కో- కన్వీనర్స్ ఆచార్య ఆర్.మురళీకృష్ణ, జి. ఉదయభాస్కరరావు, ఎ.అన్నపూర్ణ, శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం మేనేజర్ కె.పవన్ కుమార్ ఆచార్య, విశాఖ నగరానికి చెందిన ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## గంజాయి సాగు సమూల నాశనం చేయడానికి కార్యచరణ ప్రణాళిక

**- డ్రోన్ శాటిలైట్ ఇమేజస్ ద్వారా గుర్తింపు - రాష్ట్ర మానవవనరులశాఖా మంత్రి గంటా**



విశాఖపట్నం: ఏజెన్సీ ప్రాంత మండలాలలో గంజాయి సాగును సమూల నాశనం చేయడానికి నిర్ణీత కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఎక్సైజ్, ఫారెస్టు, పోలీసు, రెవెన్యూ, ఐటిడిఎ అధికారుల బృందం తగు చర్యలు చేపట్టడం జరుగుచున్నదని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏజెన్సీ ప్రాంత మండలాలలో గంజాయి సాగు నిర్మూలన కోఆర్డినేషన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పటంలో మంచి బ్రాండ్ ఇమేజ్ ఉన్న విశాఖలో చిన్న మచ్చగా గంజాయిసాగు జరపడం విచారకరమన్నారు. అమాయక గిరిజనుల వెనుక అసలు ఎవరి హస్తం ఉన్నదన్నది, దీనికి మూలం ఎవరు అన్నది గుర్తించి వారిపై తగు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పి.లక్ష్మీనరసింహం మాట్లాడుతూ గిరిజనులకు ఇతర పంటల సాగుకు బ్యాంకు రుణాలు మరియు రాయితీలను కల్పిస్తూ ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, అట్టాడ బాబూజీ, డిఎఫ్ఓ రాజు, ఎక్సైజ్, ఫారెస్టు, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ్**



చోడవరం : ఈ నెల 22-24 తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న ఏ.ఐ.టి.యు.సి. 16వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయవలసిందిగా ఏ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ్ శనివారం చోడవరంలో నిర్వహించిన ఓ కార్మిక సమావేశంలో కోరారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో కార్మిక సంఘ నాయకుడు కొసర తాతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కోన లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు ఏ.ఐ.టి.యు.సి. జాతీయ కార్యదర్శి అమర్ జిత్‌కౌర్, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామ క్రిష్ణ, మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్రశేఖర రావులు విచ్చేస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులను మరచిపోయారని, వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడంలో విఫల మయ్యాయని తెలిపారు. అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం విడుదల చేసే రాయితీల్లో కోత విధించడం అన్యాయమన్నారు. కార్మికుల హక్కుల సాధనకు భవిష్యత్తు కార్యాచరణ ఈ సమావేశాల్లో నిర్ణయమవు తాయని తెలియజేసారు. కాంటాక్టు, ఔట్‌సోర్సింగ్ రంగాల్లో పనిచేసే కార్మికులు, ఏ.ఐ.టి.యు.సి. అనుబంధ యూనియన్లు, ఫెడరేషన్లు భారీ సంఖ్యలో హాజరు కావలసిందిగా కోరారు.

**విశాఖ వేదికగా విద్యా వేద ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ మరో బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టింది.మహిళలు ప్రధాన ఇబ్బందు లను తొలగించెదుకు విద్యా వేద ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది.రుతు స్రావ సమయంలో మహిళా ఎదుర్కొంనే సమస్య పరిష్కర కోసం చేసిన పరిశోధన ఫలితంగా వాప్రూఢ్ స్మార్ట్ సొల్యూషన్స్ పేరుతో ఒక సంస్థను ప్రారంభించారు.**



## సిఆర్‌పిల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం

**రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నంః సర్వ శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సిఆర్‌పి)ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విశాఖ జిల్లా సిఆర్‌పిల సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలోని 3,500 మంది సిఆర్‌పిలకు వేతనాన్ని రూ. 5,500 నుంచి 17,500లకు పెంచామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీ పరిధిలో చింతపల్లి మండలం బలపంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో క్లస్టర్ రిసోర్ట్ పర్సన్ (సిఆర్‌పి)గా పని చేస్తూ అనారోగ్యంతో మరణించిన స్వర్గీయ పాతున కేశవరావు కుమారునికి చింతపల్లి మండలం ఎంఇఓ ఆఫీసులో మెసెంజర్ పోస్టులో ఉద్యోగాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. సిఆర్‌పిల సంఘం తరపున ఆయన భార్య నూకమ్మకు రూ. 70,000లు ఆర్థిక సహాయంగా చెక్కును మంత్రి అందజేశారు. తోటి ఉద్యోగి మరణిస్తే అతని కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లాలో పని చేస్తున్న 260 మంది సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## గీతం ఎంబిఎ, బిబిఎ కోర్సులకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష

**రెండు దశలలో ఆన్‌లైన్ పరీక్షలు**
**ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా**



సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ, బిబిఎ, బికామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబిఎ కోర్సులలో ప్రవేశాలకు 2018 డిసెంబర్ నుంచి రెండు విడతలలో ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తెలిపారు. శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కోర్సుల వివరాలను వెల్లడించారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబిఎలో మార్కెటింగ్, ఫైనాన్స్,సిస్టమ్స్, ఆపరేషన్స్ మరియు బిజినెస్ ఎనలిటిక్స్ స్పెషలైజేషన్స్ తో పాటు ఎంబిఎ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఎంబిఎ ఫిన్‌టెక్ కోర్సులు నిర్వహిస్తున్నామని, అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో అయిదేళ్ళ కాలవ్యవధి గల ఇంటిగ్రేటెడ్ ఎంబిఎ కోర్సును, బిబిఎ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ మరియు బిజినెస్ అనలటిక్స్‌లలో బిబిఎ డిగ్రీ కోర్సును, బిబిఎ ఎంట్రప్రెన్యూర్ కోర్సు , అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థలు సీమా, ఎసిసిఎలతో కలసి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును, బికాం (ఆనర్స్) కోర్సును నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.

గీతం మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి సంభందించి అర్హతలు, ఫీజుల వివరాలు, ఆన్‌లైన్ ధరకాస్తులకు వెబ్ సైట్ www.gim.gitam.edu ను పరిశీలించవలసిందిగా సూచించారు. గీతం 'వర్సిటీలో సమకాలీన అంశాలపై కోర్సులు నిర్వహిస్తున్నందున విద్యార్థుల ఉద్యోగావకాశాలు ఉన్నతంగా ఉన్నాయన్నారు. విలేకరుల సమావేశంలో అడ్మిషన్ల ఛైర్‌పర్సన్ డాక్టర్ బంగారురాజు, ప్రోగ్రం కో-ఆర్డినేటర్స్ డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ ఆశ, డాక్టర్ లలిత, డాక్టర్ కస్తూరి, డాక్టర్ విజయగీత, డాక్టర్ వెంకతేశ్వర్లు, డాక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా అందజేత




కంచరపాలెంః శనివారం ఉదయం 10:00 గంటలకు 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు వార్డు పరిధిలో గల ఇందిరానగర్-3 గ్రామంలో నివసిస్తున్న మైలపిల్లి కనకరాజు అను వ్యక్తి అకస్మాత్తుగా మరణించటంతో చంద్రన్న బీమా డబ్బులు రూ. 5,000/- రూపాయలు మైలపిల్లి కనకరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగిలిన డబ్బులు తమ బ్యాంకు అకౌంట్‌కి త్వరలోనే జమచేయిస్తామని తెలియజేసారు.

## పిఆర్‌టియూ నూతన కార్యవర్గం ఎన్నిక

యలమంచిలి రూరల్ : యలమంచిలి మండల పిఆర్‌టియ ఎన్నికలు రాష్ట్ర కౌన్సిలర్ కొణతాల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. సంఘం గౌరవ అధ్యక్షుడిగా వనం నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా వనుం బాలప్రభుకుమార్, ప్రధాన కార్యదర్శిగా రాజాన అప్పలనాయుడు, జిల్లా కౌన్సిలర్‌గా ఆకుల పాపాజీరావు, జి.వెంకటేశ్వరావు, గణేష్, ఉపాధ్యక్షుడుగా పి.పద్మకుమార్, ఏవిఎస్‌ఎస్ సుబ్బారావు, మహిళ అధ్యక్షురాలిగా జరీనాభాను, కార్యదర్శిలుగా హైమావతి, బివి.సత్యవాణి, ట్రెజరర్‌గా వీసం ప్రసాద్, ఎస్.శ్రీనివాసరావు, పిఈటిల సంఘం ప్రతినిధిగా ఎఎన్.మూర్తిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రోడ్డు సమస్యకు పరిష్కారం గోశాలనుండి 2 కి.మీ. నిర్మాణానికి చర్యలు



విశాఖపట్నం : సింహాచలం గోశాలనుండి బి.సి. వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జివిఎంసి కమిషనర్ మరియు సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారిని ఆదేశించారు. శనివారం మంత్రి స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఈ విషయమై జివిఎంసి సమిషనర్ మరియు సింహాచలం ఇఓలతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గోశాల నుండి బి.సి. వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల వరకు 2 కి.మీ. బిఆర్‌టిఎస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన 10 ఎకరాలను సింహాచలం దేవస్థానం జివిఎంసికి అప్పగించాలని, బదులుగా ముడసర్లోవ దగ్గరలో ఉన్న జివిఎంసి భూమిని సింహాచలం దేవస్థానానికి అందజేయాలన్నారు. ఈ విషయమై జివిఎంసి కమిషనర్ అంగీకరించారు. తదుపరి ఎస్‌ఆర్‌పురం భూములకు క్యాబినెట్ ఆమోదం తీసుకుని సింహాచలం దేవస్థానానికి అందజేస్తామన్నారు. ఈ 2 కి.మీ. రోడ్డు పనులను సోమవారం నుండి ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, సింహాచలం ఇఓ కె. రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## బాదంతో సుగర్ వ్యాధికి టాటా

విశాఖపట్నం: ప్రపంచవ్యాప్తంగా సుగర్ వ్యాధిగ్రస్తులు అంతకింతకు పెరుగుతున్నారన్నది ఓ సర్వే. భారతదేశంలోనూ సుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య అసాధారణంగా ఉంది. సుగర్ వ్యాధితో అన్ని రకాల సమస్యలు మనిషికి ప్రారంభమవుతున్నాయి. ఆహార నిపుణులు ఈనెల 14న వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ప్రత్యేకించి పరిశోధనలు నిర్వహించింది.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

# పెద్దాపురంలో పేదరికంపై గెలుపు

పెద్దాపురం: ఈనెల 12న (సోమవారం) పేదరికంపై గెలుపు మొదటి విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో వసంతరాయుడు కోరారు.

శనివారం ఉదయం తన కార్యాలయంలో ఛైర్మన్ రాజా సూరిబాబు రాజుతో కలిసి డివిజన్‌స్థాయి, మండలస్థాయి, మున్సిపల్ అధికారులతో కలిసి పేదరికంపై గెలుపు కార్యక్రమం ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న సాయంత్రం 4గంటలకు పెద్దా పురం- సామర్లకోట ప్రధాన రహదారి పక్కనగల, సుధా ఆగ్రా లిమిటెడ్ పక్కన గల సభా ప్రాంగణంలో వేదిక ఏర్పాటు చేయబడినదని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ, కార్పొరేషన్లు, బీసీ ఫెడరేషన్ ఆదరణ పథకాల ద్వారా డివిజన్‌లో 5582 మంది లబ్ధిదారులకు రూ.53.59 కోట్ల విలువైన యూనిట్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ సమా వేశంలో తహశీల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, హోంమంత్రి పి.ఎ.సుబ్బారావు, బీసీ కార్పొరేషన్ ఏడి జ్యోతి, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, ఎంఆర్ఓ బాలసుబ్రహ్మణ్యం తది తరులు పాల్గొన్నారు.

## విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి దేవిపురంకు స్పెషల్ బస్


సింహాచలం డిపో మేనేజర్ హెచ్.దివ్య

సబ్బవరం : కార్తీకమాసం పురస్కరించుకుని ప్రతీ సోమవారం విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దేవీపురం వరకు స్పెషల్ బస్ సర్వీసు నడపబడునని ఏపీఎస్ ఆర్టీసీ సింహాచలం డిపో మేనేజర్ హెచ్.దివ్య ఒక ప్రకటనలో శనివారం విలేకర్లకు తెలిపారు.

దేవీపురం సేవాట్రస్టు ఆర్గనైజర్ కె.ప్రభాకర్ అభ్యర్ధన మేరకు ఈ కార్తీకమాసం ప్రతీ సోమవారం విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఉదయం 8.30 గం॥లకు దేవీపురం వరకు, మధ్యాహ్నం 2 గంటలకు దేవీపురం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్రత్యేక బస్సు నడుపుతామని ఆమె తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఆర్టీసీ పనిచేస్తుందని సింహాచలం డిపో మేనేజర్ హెచ్.దివ్య అన్నారు. ఈ స్పెషల్ బస్ సౌకర్యాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

హత్యాచారానికి గురైన బాలిక తల్లితండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే రాజు

చోడవరం : పట్టణంలో సంచలనం కలిగించిన మైనర్ బాలిక హత్యాచారం కేసులో ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని స్దానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. ఎస్.రాజు బాలిక తల్లితండ్రు లకు భరోసా ఇచ్చారు. స్దానిక కోటవీధిలో నివాసముంటున్న హతురాలి నివాసానికి శనివారం వెళ్లిన ఎమ్మెల్యే వారి తల్లితండ్రులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వంత నిదుల నుండి రూ.20,000లు తక్షణ సహాయం అందజేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని ఎవ్వరూ భర్తీ చేయలేరని, ఈ సమస్యను రాజకీయం చేస్తూ కొంత మంది నేతలు పబ్బం గడుపు కుంటున్నారని అన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నేరస్దులకు కఠిన శిక్షలు పడేవరకు కృషి చేస్తామన్నారు. బాలిక తల్లితండ్రులను పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ దొమ్మేశి అప్పల నర్స గిరి, ముడుసు శ్రీను తది తరులు పాల్గొన్నారు.

# బాలరాజు అవకాశవాది



అనకాపల్లి : కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ పార్టీని వీడిన మాజీ మంత్రి బాలరాజు అవకాశ వాదని రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరిబిల్లి పరి అన్నారు. ఆయన తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపిపిగా, ఎమ్మెల్యేగా మంత్రిగా అనేక అవకాశాలు కల్పించినా కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి, వెళ్లడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్‌లో రాజకీయంగా అడ్రాస్ గల్లంతు కావడం కాయమన్నారు. పార్టీని విడిచిపెట్టినంత మాత్రాన నష్టంలేదన్నారు. ఇటువంటి వారు ఎందరో పార్టీని వదిలినా కాంగ్రెస్ దేశవ్యాప్తంగా సజీవంగానే ఉందన్నారు.

ముందు ముందు పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్రంలోను, కేంద్రంలోను, రాహుల్ గాంధి నాయకత్వంలో అధికారం చేపడతామని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో దాసరి సంతోష్ కుమార్, గెంజి సత్యారావు, బుద్ద కిషోర్, బొడ్డేడ సూర్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## కూల్చివేసిన శిథిల గృహాలకు రెండో విడత సాయం చేయడానికి

# కేంద్రం అంగీకారం : మల్లాడి

## అమృత్+పథకంలో యానాం మాహేకు అవకాశం

యానాం : ఒకసారి గృహ నిర్మాణ సహాయం అందిస్తే తిరిగి రెండోసారి సాయం అందించడానికి వీలులేని విధంగా ఏర్పాటు చేసిన నిబంధనలను పుదుచ్చేరి విషయంలో కేంద్రం నడిపించడం చాలా గొప్ప విషయమని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. పుదుచ్చేరి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు చేసిన ఇందిరా ఆవాస్ యోజన, వాంబే గృహం, కొమరాజర్ గృహ నిర్మాణ పథకం, మత్స్యశాఖ నిర్మాణ పథకం తదితర పథకాల ద్వారా లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లు పూర్తిగా శిథిలస్థితికి చేరినా, కూలిపోయినా తిరిగి ఉచిత గృహ నిర్మాణ సహాయం అందించడానికి కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణశాఖల మంత్రి, హర్‌దీప్‌సింగ్, కార్యదర్శి దుర్గా శంకర్‌మిశ్రాలు అంగీకరించారని మంత్రి ప్రకటించారు. యానాంలోని తీరప్రాంత గ్రామాలలో శిథిలస్థితికి చేరిన పలు ఇళ్ళ పునఃనిర్మాణం కోసం నిధులు, నిబంధనలు సడలింపు కోరుతూ గత 8,9 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నానని ఇప్పటికి తన ప్రయత్నాలు విజయవంతమయ్యాయన్నారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులందరికి తిరిగి ప్రభుత్వ సాయం పొందడానికి రెండోసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉచిత గృహ నిర్మాణ సహాయం అందేలా నిబంధనల మార్పును, లక్ష మంది జనాభా వున్న పట్టణాలకు అమృత్‌ప్లస్ పథకం వస్తే అందజేయడానికి తన వివరాలు ఉపయోగపడడం తనకు ఎంతో సంతోషంగా వుందని మల్లాడి చెప్పారు. దీనివల్ల శుక్రవారం కలిసిన ఢిల్లీ పర్యటనలో పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి అమృత్ అభిజిత్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి అరుణ్ గోయిత్‌లను కలిసినట్లు మల్లాడి చెప్పారు. ఈ పర్యటనలో పుదుచ్చేరి హౌసింగ్ శాఖ కార్యదర్శి పి.జవహర్ పాల్గొన్నారు.

# ప్రతిపక్షం లేని పెద్దాపురం టీడీపీ


## బాహుబలిగా చినరాజప్ప



పెద్దాపురం: రాష్ట్రంలో పెద్దాపురం పురపాలక సంఘం అతి పురాతనమైనది. వంద సం॥ల చరిత్ర, 15మంది శాసనసభ్యులను గెలిపించి పట్టణ ప్రజల 16వ శాసన సభ్యుడిగా ఎన్నికైన గౌ॥ చినరాజప్ప గెలుపుతో పెద్దాపురం నియోజకవర్గానికి ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి హోదా ఇచ్చిన టీడీపీకి, తెచ్చిన చినరాజప్పకి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. నియోజక వర్గంలో 1,83,896 ఓటర్లు, పెద్దాపురం పట్టణంలో పురుషులు-21,780, స్త్రీలు 23,320 ఓటర్లు, 2014 ఎన్నికలలో ప్రజలకు పెద్దగా పరిచయం లేని వ్యక్తి అయినప్పటికి, 10వేల ఓట్లు మెజారిటీతో గెలవడం రాష్ట్ర క్యాబినెట్‌లో, ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడంతో ఎవరూ ఊహించని విధంగా పెద్దాపురానికి వచ్చిన ఈ హోదాకి ఆనందంతో పాటు ఆశ్చర్యం కలిగించినదని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆయన వచ్చిన తరువాత నియోజకవర్గంలో గల పెద్దాపురం, సామర్లకోట, రెండు మున్సిపాలిటీలు, 53 గ్రామ పంచాయితీలలో 600 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పెద్దాపురం పట్టణానికి 60 కోట్లతో రోడ్డు విస్తీరణ, శతాబ్ధి పార్కు, హాస్పిటల్ అభివృద్ధి, నూతన బస్టాండ్ నిర్మాణం, డ్వాక్రా రుణాలు మాఫీ, పేదలకు గృహ నిర్మాణాలు, చెరువులు అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం, రేషన్‌కార్డులు పంపిణీ మొదలగు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్ళకు కట్టినట్లు కనిపించడంతో 2019 లో కూడా చినరాజప్ప తమ నాయకుడుగా కోరుకుంటున్నట్లు ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా ఈయన వచ్చిన తరువాత పెద్దాపురం పట్టణ ప్రజలు ప్రశాంతంగా జీవనం కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గంలో వైయస్ఆర్‌సీపీ ప్రతిపక్ష పార్టీ ఉన్న, కౌన్సిల్‌లోగాని, ప్రజలలో గాని పెద్దాపురంలో కనీస స్పందన లేకపోవడంతో పెద్దాపురంలో తెలుగుదేశంపార్టీకి, చినరాజప్పకు ప్రతిపక్షం లేకపోవడంతో చినరాజప్పను పెద్దాపురం 'బాహుబలి'గా ప్రజలు అభినందిస్తున్నారు.

## దేవీపురం ప్రముఖ పర్యాటక కేంద్రంగా


# ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజల్లుతుంది






సబ్బవరం : మండలంలోని దేవీపురం ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజల్లుతుందని చెప్పవచ్చును. దేశ విదేశీయులు ఇక్కడకు వస్తుంటారు. దేవిపురం సబ్బవరానికి 5 కిలోమీటర్లు దరి ఉంది. సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో దిగి అనకాపల్లి వెళ్ళే బస్సులు ఎక్కాలి లేదా పర్యాటకులు అనకాపల్లి వెళ్ళే ఆటోల్లోకూడా వెళ్ళవచ్చును. దేవిపురాన్ని సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు వచ్చి దర్శిస్తుంటారు. దేవీపురంలో రాజరాజేశ్వరీ అమ్మవారిని, శివుడుని దర్శించుకోవచ్చును. కార్తీకమాసంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారు. ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటంటే విశాలమౌన ప్రదేవాలు, ఆహ్లాదకరమైన వాతావరం, మామిడితోటలు, జీడితోటలు ఉన్నాయి. ఇక్కడ స్త్రీ శక్తి రూపాల్లో దేవీపురంలో రాజరాజేశ్వరీదేవి కొలువుతీరింది. కార్తీకమాసం నెలరోజులు ప్రత్యేక పూజలు జరుగుతాయి. కార్తీకమాసం అంతా ఈప్రాంతం వనభోజనాలకు అనువైన ప్రదేశం. దేవీపురంలో 1365 శివలింగాలకు శ్రీ విద్యాట్రస్టు వారిచే ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ ప్రదేశం అంతా కాలుష్యంలేని ప్రదేశంగా ఉండడంతో పర్యాటకులకు ఎంతగానో ఆకర్షితమవుతుందని చెప్పవచ్చును.

## చంద్రన్న బీమా పేద ప్రజలు పాలిట వరము



పరవాడ: పరవాడమండలము ముత్యాలమ్మపాలెం గ్రామంలో అదివారము అనారోగ్యము కారణంగా ఎమ్ .కొండమ్మ నలభైఅరు సంవత్సరాలు చనిపోయారు. తక్షణమే చంద్రన్న బీమా అమె భర్త ఎమ్ .బంగారికి వైస్ ఎమ్ పిపి చింతకాయల ముత్యాలు సుజాత చేతులు మీదగాఅందజేసారు. అనంతరము వీళ్ళు మాట్లడుతూ చంద్రన్న భీమా పేదప్రజలుపాలిట గొప్పవరమని అన్నారు. మిగతా లక్షతోంభైఐదువేలురూపాయాలు నామిని బ్యాంక్ ఖాతాలో జమచేస్తామని భీమామిత్ర యేసురత్నం తెలిపారు.ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ చదువుతున్న పద్మవతి హత్య చేసిన నిందుతులను కఠనంగా శిక్షించాలి - ఏఐఎస్ఎఫ్




యలమంచిలి, చోడవారంలో ఇంటర్మీడియట్ చదువుతున్న పద్మవతిని హత్య చేసిన నిందుతులను నిర్భయ చట్టం క్రింద కఠనంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ కూడలి వద్ద రాస్తారోకో, ధర్నా చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గర్ల్ జిల్లా కన్వీనర్ పి. సుగుణ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకి అమ్మయిలపై హత్యాచారాలు పెరిగిపోతున్నాయని, రక్షణ కల్పించవల్సిన ప్రభుత్వాలు నిందితులకు, రక్షణగా నిలబడుమేన్నాయని బాధితురాలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని భాదితురాల కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఇలాంటి సంఘటనలు జరగకుండా నిందితు లను కటినంగా శిక్షించాలని, నింధితులను కఠనంగా శిక్షించాలని సుగుణ డిమాండ్ చేశారు.

# పద్మను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర



అనకాపల్లి : చోడవరం ప్రాంతానికి చెందిన పిల్లల పద్మ హత్యకు కారకులైన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని తెలుగుదేశంపార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర డిమాండ్ చేసారు. పట్టణంలో నెహ్రూచౌక్ కూడలిలో శనివారం సురేంద్ర మిత్ర మండలి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. హత్యకు గురైన విద్యార్ధిని పద్మ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సురేంద్ర తెలిపారు. బాలికలకు తగిన భద్రత కల్పిం చాలన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. గోల్డ్ వాసు, ఆడారి కుమార్, నీలగిరి శ్రీను, వై. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎల్.నెం.715/2018/ సీ.స.3/
తేది: 01/10/2018

జిల్లా సంయుక్త కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయం
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీమతి సీతాదేవి కబ్రా భర్త జగదీష్ ప్రసాద్ కబ్రాగారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరుచేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
|---|---|---|
| రేసపువానిపాలెం | 38/2C1 | 389.81 చ.మీటర్లు |

పైన తెలిపిన భూమికి "నిరంభ్యతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయువలసినదిగా కోరడమైనది.

సం/- జి. సృజన
జిల్లా సంయుక్త కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం.

# పరవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- పరవాడ స్మశానవాటికకు మహర్ధశ
- ప్రజాసేవే పోతినాయుడు లక్ష్యం

పరవాడ:మండల కేంద్రమైన పరవాడలో పైలపోతినాయుడు పలుఅబివృద్ది కార్యక్రమాలుచేపట్టారు. శనివారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ ప్రజాసేవే లక్ష్యం ప్రజలు అనందమే ముఖ్యమని గ్రామపెద్దలు పైలపోతి నాయుడు (పెద్దింటి)అన్నారు. అక్టోబర్ పన్నెండు రెండు వేలపదన్నాలుగు లో వచ్చిన హుద్ హుద్ తుఫాన్ దాటికి పరవాడగ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన కారణంగా నీరులేక ప్రజలు ఇబ్బంది పడతుంటే వెంటనేస్పందించిన పైలపోతినాయుడు కొత్తజనరేటర్ తప్పించి ప్రజలుయొక్క నీటిఅవసరాలును తీర్చారు. సుమారు నెలరోజులుపాటు బందువులు మరియు బొంకులదిబ్బయూత్ సభ్యులు తో కలిసి గ్రామంలో జనరేటర్ తిప్పుతూ ప్రజలు యొక్క అవసరాలను తీర్చారు.యువతి యువకులు జనరేటర్ సహయముతో తమ మొబైల్స్ కుచార్జింగ్ పెట్టికోని తమయొక్క కుటుంబసభ్యులయోగక్షేమాలు తెలిసికునేవారు. పరవాడ గ్రామంలో గల ఊరచెరవు మదాలనుండి వచ్చేనీరు వృధాగా పోకుండా పైపులు ఏర్పాటుచేసి నీరు కట్టటుకు వీలుగా వాల్వులు బిగించారు. దీనిపలితంగా చెరువులో నీరు ఉండేది.గ్రామంలో మురికి కాల్వలు మీద మూతలులేనందున చెత్తచెదారంతో పాటు దుర్వాసన వెదజల్లేది.దీని వలన ప్రజలు అనేకఇబ్బందిలు పడేవారు. వీటిని దృష్టిలో పెట్టుకున్న పైలపోతినాయుడు శ్రీకల్కిభగవాన్ మానవసేవా సమితి మరియు ప్రజలుయొక్క సహకారముతో బొంకులదిబ్బవీదినుండి కంకటాలవారివీది వరకు మరియు జగన్నాదంవీది, జంగాలవీది ,రామాలయం వీదిలోపలుచోట్ల కాల్వాలుపై మూతలువేసారు. పరవాడలో వున్న నూకాలమ్మ తల్లి గుడికివెళ్ళే మార్గంలో సుమారు పదికుటుంబాలు నివశిస్తున్నాయి.ఈమార్గంలో వున్న గెడ్డ ఊరచెరువు నుండివచ్చే నీరు వర్షాకాలంలో ప్రవహించడము గెడ్డదాటడానికి ప్రజలు మరియు స్కూల్ పిల్లలుసైతము ఇబ్బంది పడేవారు. అక్కడప్రజలు సహకారముతో పైలపోతినాయుడు గ్రావెల్ తో కాలినడక మార్గంనిర్మించి నీరు పోవుటకు వీలుగా కల్వర్టు నిర్మించారు.

పరవాడ స్మశానవాటికను పైలపోతినాయుడు అద్వర్యంలో గ్రామపెద్దలు మరియు ప్రజలు యొక్క అర్దిక సహయముతో రూపురేఖలునుమార్చారు.స్మశానవాటికలో బోరు, కొళాయిలు, రేకులుషెడ్లు, కుర్చోవడానికి సిమెంట్ బల్లలును ఏర్పాటు చేసి నందనవనంగాతీర్చిదిద్దారు.

**In the Hon'ble Court of the Principal Senior civil Judge at Gajuwaka.**
**EP : 139/2017 OS : 119/2015**
**ప్రకటన నోటీసు**

పై నంబరు గల EP లో మూడవ JDR యొక్క ఆస్థిని వేలం వేయుటకు **26-11-2018 తేదీ ఉదయం 10:30 గం॥లు నుండి సాయంత్రం 5 గం॥లు** మధ్య వేలం వేయుటకు తేదీని ఖరారు చేసినారు.

కావున ఏవన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువన ఉదహరించిన షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయదలచినవారు **26-11-2018 తేదీ ఉదయం 10:30 గం॥లు నుండి సాయంత్రం 5.00 గం॥ల** కాలంలో జరుగు వేలంలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

**షెడ్యూల్ ఆస్థి : విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ గ్రామం మరియు మండలంలకు చెందిన సర్వే నెంబర్లు 102 & 103లో ఉన్న ప్లాటు నెం.MIG IIA/15, 200 గజముల స్థలములో గల RCC డాబా ఇల్లు, D.No.18-69-18, Asst.No.5201001088034007 GVMC పరిధిలో గల ఇంటికి సరిహద్దులు :-**

**ఉత్తరం : MIG 2A-16 ప్లాటు,**
**తూర్పు : MIG 2A-14 ప్లాటు,**
**దక్షిణం : 30 అడుగుల రోడ్డు**
**పడమర : 30 అడుగుల రోడ్డు**
**D.Hr విలువ : Rs.8,00,000/-**
**అమీను విలువ : Rs.25,00,000/-**
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

M. పట్టాభిరామారావు
Advocate,
గాజువాక,
విశాఖపట్నం.
Cell : 9246625602

# అలిండియా ఫిడే చెస్ రేటింగ్ టోర్నీలో రాణించిన యశ్వంత్

**- బెస్ట్ ఏపి 3వ ప్లేయర్‌గా బహుమతి**
**- పలువురి అభినందనలు**



శ్రీకాకుళం : హైదరాబాద్ లో ఈ నెల 4 తేదీ నుంచి ఐదు రోజుల పాటు జరిగిన ఆల్ ఇండియా ఫిడే రేటింగ్ ఓపెన్ చెస్ టోర్నీలో శ్రీకాకుళం నగరానికి చెందిన భేరి యశ్వంత్ విశేషంగా రాణించాడు. క్లాసికల్ పద్ధతిలో 9 రౌండ్ల పాటు వివిధ రాష్ట్రాల నుంచి 300 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటిల్లో యశ్వంత్ ప్రతిభ కనబరిచి 39 రేటింగ్ పాయింట్లు అదనంగా సాధించడం తో పాటు బెస్ట్ 3వ ఏపి ప్లేయర్ గా నిలిచి రూ.4,000 నగదు బహుమతిని గెల్చుకున్నాడు. ఈ పోటీల్లో ఇద్దరు అన్ రేటింగ్ ప్లేయర్లతో పాటు, 1813, 1375,1339 రేటింగ్ కలిగిన క్రీడాకారులపై విజయాలు, 1325, 1763 రేటింగ్ ప్లేయర్లతో డ్రాలు చేయడంతో యశ్వంత్ కు విలువైన 39 పాయింట్లు కలిసాయి.

యశ్వంత్ ఆల్ ఇండియా చెస్ టోర్నీలో రాణించడం పై ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, జేఏసి కన్వీనర్ శాసపు జోగినాయుడు, డిఎస్ డీఓ శ్రీనివాసకుమార్, డీపిఆర్ ఓ ఎల్ రమేష్. ఏపి జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు గంట్ల శ్రీనుబాబు, సోడిశెట్టి దుర్గారావు, కె విజయకుమార్, సీనియర్ చెస్ క్రీడాకారులు బాబూలాల్ హిరావత్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్కూల్ ఆఫ్ చెస్ ప్రతినిధులు అభినందించారు.

# నిత్య అన్నదాన పథకానికి రూ.1,11,116/- విరాళము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి కృష్ణా జిల్లా విజయవాడ కు చెందిన కె.హరనాధ్ బాబు రూ.1,11,116/- విరాళమును దేవస్థానం చైర్మెన్ శ్రీ ఐవి.రోహిత్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున హరనాధ్ బాబు పేరున నిత్య అన్నదానం జరిపించవలెనని కోరారు.ఈ కార్యక్రమంలో గంటా.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని గిరిప్రదక్షిణ పాటల ఆడియో అవిష్కరణ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీకపౌర్ణమి రోజున జరగబోయే శ్రీ స్వామివారి గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా సత్రదేవుని రధంతో పాటు సత్యదేవుని గిరి ప్రదక్షిణ గీతాలను అలరించే భక్తి గీతాల క్యాసెట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారము దేవస్థానం కొండపై ప్రకాష్ సదన్ దగ్గర అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర మరియు చైర్మెన్ ఐవి.రోహిత్ గార్లచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.అనంతరం దేవస్థానం గిరిప్రదక్షిణ భక్తి గీతల క్యాసెట్ ని దేవస్థానం ఈవో జితేంద్ర మరియు ఛైర్మెన్ ఐవి.రోహిత్,ఏసి ఈరంకి.జగన్నాధరావు,పిఆరో తులా.రాముడు మరియు పాలకమండలి సభ్యులు యనమల.రాజేష్, పర్వత.రాజబాబు, కొత్త.కొండబాబు,సింగిలిదేవి.సత్తిరాజు తదితర పాలకమండలి సభులు ఆవిష్కరించారు. అనంతరం స్వామి వారి గిరిప్రదక్షిణ పాటలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శాకంబరి అలంకరణలో
# భూలోకమాంబ

యలమంచిలి రూరల్: పట్టణంలోని తులసీనగర్‌లో వెలసిన శ్రీభూలోకమాంబ అమ్మవారు పంచరాత్రి మహోత్సవాలలో భాగంగా నాల్గో రోజు శనివారం శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయం తెల్లవారు ఆరు గంటల నుంచి అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గన్నారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం పూజలు నిర్వహించారు. పాతవీధి సుబ్రహ్మణేశ్వరస్వామి దేవాలయంలో జరుగు పంచరాత్రి మహోత్సవాలు భాగంగా స్వామివారికి ప్రత్యేక క్షీరాభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు.

# జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలు నేడు



విశాఖలోని శ్రీ శారదాపీఠం పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు . నాగులచవితి రోజున స్వామి వారు జన్మించడం వలన ఆరోజే పీఠంలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పీఠంలో కొలువై వున్న శారదామాత కు విశేషపూజలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉభయ రాష్ట్రాల్లో స్వామిజి భక్త బృందాలు అన్నదానం, వస్త్రదానం, గోదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయనున్నారు. జన్మదిన వేడుకలు అనంతరం స్వామిజీ తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి అనేక దేవాలయాలను సందర్శిస్తారు . దేవాదాయశాఖ అధ్వర్యంలో జరుగుతున్న అనేక అలయాల పనుల్లో నాణ్యత పాటించకుండా జరుగుతున్నట్టు స్వామిజీ దృష్టికి వచ్చింది .విశాఖ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో పీఠం ధర్మాధికారి జి కామేశ్వరావు, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఈ విషయాలను వెల్లడించారు.

# బాలిక కుటుంబానికి నష్టపరిహారం అందించాలి



రోలుగుంట: చోడవరంలో ఇంటర్ చదువుతున్న బాలిక పద్మావతిని హత్యాచారం చేసి పెట్రోల్ పోసి దహనం చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని కోరుతూ రోలుగుంట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ యూనియన్, సిఐటియు నాయకులు మెయిన్ రోడ్డులో నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి, ఆశ కార్యదర్శి కె.ఇందిరా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 72 సంవత్సరాలు గడుస్తున్న ఈ దేశంలో మహిళలపై దాడులు, హత్యాచారాలు, నేటికి కొనసాగుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మహిళలు పై దాడులు అరికట్టడంతో విఫలమయ్యాయన్నారు.

ఇప్పటికైనా మహిళపై దాడులు హరికట్టి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు 20లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జి.రాజులు, సత్యవతి, వరలక్ష్మికుమారి పాల్గొన్నారు.

# ఉక్కు సంకల్పంతో ప్రజల ముందుకు జగన్

## ఘనస్వాగతం పలకండి

**నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ**



విశాఖపట్నం : విశాఖపట్నం ఎయిర్ పోర్టులో జరిగిన హత్యత్నం నుండి దైవ ఆశీసులతోను ప్రజా అభిమానంతోను తృటిలో తప్పించుకుని మృత్యంజేయుడిగా మళ్ళీ అదే విశాఖపట్నంకి చెదరని ఉక్కు సంకల్పంతో ప్రజాసంకల్ప యాత్ర పునప్రారంభానికి విచ్చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆశాజ్యోతి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి విశాఖపట్నం యువత ఘనస్వాగతం అందించాలని ఆ పార్టీ విశాఖపట్నం యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి గారిని ప్రజల నుండి దూరం చేయాలనుకుంటే అది సూర్యుడిని అరచేతితో ఆపాలనుకోవడమే అని ఇప్పటికైనా టీడీపీ పార్టీ ఇలాంటి కుట్రపూరితమైన హత్యా రాజకీయాలు మానేసి ప్రజా సమస్యల పరిష్కారాలపైన దృష్టి సారించాలని ఎలాగో మరో ఆరు నెలలు తరువాత వాళ్ళకి ఆ అవకాశం కూడా ఉండదని హితవు పలికారు.

# విద్యార్థినిపై హత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ



నర్సీపట్నం: చోడవరంలో ఇంటర్మీడియేట్ విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బిజెపి యువమోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నర్సీపట్నంలో బాలికల హాస్టల్ విద్యార్థినులతో కలిసి కొవ్వొతుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దుస్తులులేకుండా ఆ బాలికను పడేసి కాల్చేసి ఇంతటి దారుణానికి పాల్పడ్డ వారి అందరినీ కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో విద్యార్థినులుబంగారు భవిష్యత్ పాడుచేసుకోవడం మానుకోవాలన్నారు. కొంత మంది కొన్ని సినిమాలు చూసి పాడవుతున్నారన్నారు. వీటిని అరికట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం 25వ వార్డు ప్రెసిడెంట్ తాతా రావు ఆధ్వర్యంలో రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ , షబీర బేగం, ఉమా , ఉస్మాన్ గారుముజే ఖాన్ , దూడ తాతారావు, అప్పల రాజు ,మాధురి , డి కృష్ణ , వెంకట్ , ఇబ్రహీం ,రమణ ,అప్పారావు, మణికుమార్ , సలీం , బుఖారి ఖాన్ , భాష ,ఎస్ కే అలియాస్ , ఎస్కే కే అమీర్ ,ధనలక్ష్మి , నందిని , రాజ కుమారి , లక్ష్మీ , ఆదిలక్ష్మి, పింకీ ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనితో పాటు నాగల సతీష్ కుమార్ తన రెండు వందల మంది అనుచరులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినారు

# అదనపు ఎస్పీగా బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం : విశాఖపట్నం పోలీసు కమిషనరేట్‌లో ఏడీసీపీ స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తూ పివి రవికుమార్ అదనపు ఎస్పి (పరిపాలన) అధికారిగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.. అనంతరం ఎస్పీ అట్టాడ బాబూజీ, ఐపిఎస్‌ను గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పిని అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు జరిపారు.

# కోడికత్తి కేసులో జగన్ పోలీసులకు సహకరించడంలేదు

**- బీజేపీ కుట్రలను ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి**
**- టీడీపీ అధ్యక్షుడు కళా వెంకట్రావు**

అమరావతి : కోడికత్తి కేసులో విచారణకు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి సహకరించడం లేదని, రక్తపు మరకలు ఉన్న తన చొక్కా కూడా ఇవ్వడం లేదని టీడీపీ అధ్యక్షుడు కళా వెంకట్రావు విమర్శించారు. చట్టానికి సహకరించాలనే కనీస బాధ్యత జగన్ కు లేకుండా పోయిందని అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ధ్వజమెత్తారు. ఒక పార్టీ అధినేతగా ఉండాల్సిన కనీస అర్హతలు కూడా జగన్ కు లేవని కళా వెంకట్రావు అభిప్రాయపడ్డరు. కేసు దర్యాప్తు లో సహాయ నిరాకరణ చేస్తూ ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వంతో మాట్లాడుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. కోడికత్తి వ్యవహారాన్ని తప్పు దోవ పట్టించి ,అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, నిందితుడు శ్రీనివాసరావు తాను జగన్ కు అభిమానిని అని చెపుతున్నాడని కళా గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంలా మారిపోయిందన్నారు. నోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రధాని మోడీ ఏకపక్షంగా తీసుకున్నారని, దీని వల్ల దేశప్రజలకు కష్టాలు మిగిలాయి తప్ప ,ఎలాంటి ఉపయోగం కలగ లేదని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను సీఎం కలుస్తున్నారని ఆయన గుర్తుచేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీలు ,నేతలపై కక్ష సాదింపు చర్యలు చేపడుతున్నారని, వారికుట్రలను ఎదుర్కొని ,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని టీడీపీ అధ్యక్షుడు కళా వెంకట్రావు పిలుపునిచ్చారు.



శనివారం విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో గంగాదేవి గుడి వద్ద వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి జరిగిన హత్యాయత్నం నుంచి త్వరగా కోలుకుని మళ్ళీ ప్రజాసంకల్ప యాత్రను ప్రారంభించాలని మత్స్యకారులు, మహిళలు, కార్యకర్తలు, నాయకులు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి కోలా గురువులు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# మహోన్నతం.. శ్రీ చరణుల దివ్య చరితం




భారతావని ధర్మజీవని. మానవేతిహాసపు మహోజ్జ్వల ఘట్టాలెన్నింటికో మన నేల మహా వేదిక. ఈ పుణ్యభూమిలో పరశురాముడు ప్రభవించాడు. రాముడు ఉదయించాడు. కృష్ణుడు జన్మించాడు. ఆదిశంకరుడు ఆవిర్భవించాడు. రమణ మహర్షి ఆధ్యాత్మిక ప్రభాపుంజమై నిలిచాడు. వీరంతా మానవ రూపంలో అగుపించిన మహిమాన్వితులు.

మనకు గీతాచార్యుడున్నాడు. ఆయన వాక్యముంది. ధర్మగ్లాని జరిగేందుకు రంగం సిద్ధమైనప్పుడల్లా సిద్ధపురుషుడో, భగవత్పురుషుడో మన మధ్య మోసులెత్తి నిలుస్తుంటాడు. వేగుచుక్కై వెలుగుతుంటాడు. సంస్కృతిని రక్షిస్తుంటాడు. సాంప్రదాయాన్ని సంరక్షిస్తుంటాడు. ఇలాంటి మహానుభావులు కొందరు మన చుట్టూనే ఉన్నారు.

ఆదిశంకరుల ప్రబోధాలను తలపూవుగా ధరించి, భారతీయ తత్వాన్ని ప్రేమిస్తున్న మహిమాన్వితమైన మహా స్వాములు **శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి**. హైందవ తత్వమే ప్రపంచానికి సత్యమని చాటిచెపుతున్న ఈ బ్రహ్మమూర్తి యోగి, సర్వసంగ పరిత్యాగి, సర్వజీవుల క్షేమమం ఆయన ధ్యేయం. సకల మానవాళి సౌభాగ్యమే లక్ష్యం. రుషిప్రోక్తమైన వర్తనతో జగతి ముందుకు సాగాలంటూ ధార్మిక శంఖాన్ని పూరించిన **శ్రీచరణుల** దివ్య చరితము విన్నా, కన్నా జన్మధన్యమే. ఎక్కడో కేరళాలోని కాలడి గ్రామంలో జన్మించిన ఆదిశంకరుడు ప్రపంచమంతటా అద్వైత భాస్కరునిగా వెలుగులు నింపారు. శ్రీచరణుల పథమూ అలాంటిదే. ఆంధ్రదేశంలోని మారుమూల ప్రాంతమైన శ్రీకాకుళం గడ్డమీద కళ్లు తెరిచి ఆదిశంకరుని మార్గవలంబకునిగా నేడు దేశం నాలుగు చెరగుల ఆధ్యాత్మిక వీచికలు ప్రసరింపజేస్తున్నారు.

**ఆధ్యాత్మిక దీపధారి**

**విజ్ఞానసారథిర్మస్తు మనుప్రగ్రహవామ్**

**సో అధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదం**

జ్ఞానాన్ని ఎవరయితే సారధిగాను, మనసును కళ్లెంగాను వినియోగిస్తారో వారు పరమపదం అనే విష్ణు గమ్యాన్ని చేరుకుంటారు. ఇదీ మన పెద్దల మాట. అందుకోసమే, జ్ఞానాన్ని జనావళికి మార్గదర్శిగాచేసి వారి మనసులు వారి నియంత్రణలో ఉంచేందుకు స్వరూపానందుల వారు ప్రయత్నం ప్రారంభించారు. ఇందకు ఒక కార్యస్థానం అవసరం. గనుక గతంలో తానుండే చినముషిడివాడ కుటీరాన్నే విజ్ఞాన ప్రసార కేంద్రంగా మార్చేందుకు కృషి జరిపారు. మత్తూరు నుంచి సన్యాసాశ్రమాన్ని స్వీకరించాక సరాసరి ఇక్కడికే వచ్చారు. అతని రాకతో, మహాస్వామి తేజస్సుతో చినముషిడివాడ ధగధగాయమానంగా వెలుగుతోంది. మూడు పదుల వయసులో త్రిదశలో కలిగిన దేవతామూర్తిగా, అపరశంకరునిగా తమ మధ్య స్వరూపానందేంద్రుడు పరమ శాంతచిత్తుడై నడయాడుతుండటం ఆ ప్రాంత ప్రజలందరికీ ఆనందాన్ని పంచింది.

**ఉపవాసం**

ఎందరో భక్తులు నిష్ఠతో పంపించే ఆహార పదార్థాలే స్వామికి అధరువయ్యేవి. వానలు, వరదలు వచ్చినపుడు అటున్న కాకి ఇటు వాలేదే కాదు. ఆ రోజు స్వామికి ఉపవాసమే. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. బ్రహ్మం గూర్చి పూర్తిగా అవగాహన ఉన్న ఈ స్వరూపునికి అన్నంతో బంధం ఏమిటి? ఆ బంధాలన్నీ హిమాలయ సానువునల్లోనే కరిగిపోయాయి. ఆ మోహాలన్నీ బదలీ, కేదార గిరుల్లోనే సమసిపోయాయి.

శరీరం మోక్షాన్ని చేరేందుకు ఒక సాధనం అని నమ్మే శంకరస్వాములకు ఆకలి, నిద్ర అన్నీ ఒక్కటే. అందుకే స్వామికి నాడు నేడు ఉపవాసమంటే అదో పెద్ద విషయం కాదు. ఉప అంటే దగ్గరగా వాసం అంటే నివాసం. దేవునికి దగ్గరగా ఉండడమే దాని అర్థమైనప్పుడు అద్వైతానికి ప్రతిక్షణం చేరువలో ఉండే స్వరూపానందునికి అన్నమంటే ఉపనిషత్తులు, వేదాంతాలే కదా.

**స్వామికి నాగులకు భలే సంబంధం**

మహా స్వామి వారు జన్మించిన రోజు నాగుల చవితి తిథి కావడం విశేషం. నాగేంద్రునికి మహా స్వామి వారికి ఎన్ని జన్మల బంధమో తెలియదు కాని నాగుల చవితి రోజున స్వామి వారి తండ్రి ఇంటికి వచ్చే మార్గంలో పామును తొక్కి మరీ వచ్చారు. అది కాటువేయగా పసరు మందు రాసుకుని ఇంటికి వచ్చే సరికి పండంటి కొడుకుగా మహా స్వామి జన్మించారు. బాలుడు దినదిన ప్రవర్థమానమై సూర్యుని కాంతితో వెలుగొందుతూ మహాస్వామిగా అవతరించారు. ఒక రోజు స్వామి కుటీరం బయట సంచరిస్తున్న సమయంలో ఆరడుగుల పొడవుగల తాచుపాము కాటేసినా ఆయనేమాత్రం చెక్కుచెదరలేదు. ఒళ్లంతా నల్లగా

మారిపోతున్నాస్వామి వారు చలించలేదు. ఆయననూ చూసి పక్కనున్న వారు బెదిరి వైద్యులవద్దకు పోదామన్నా స్వామి వారికి మాత్రం ఎలాంటి తొట్రుపాటూ లేదు. ఎంత త్వరగా శరీరమనే వాహకాన్ని వదిలిపెట్టి జీవాత్మను పరమాత్మలో విలీనం చేసుకోవాలాని స్వరూపానందేంద్రులు తొందరపడు తూంటారు. అంతటి విపత్కర క్షణాల్లో భగవధ్యానంలోకి వెళ్లిపోయారు. పాము విషం ఆయనను ఏమీ చేయలేకపోయింది. తాము దేవుని ధ్యానించడం పాము కాటునుంచి తప్పించమని కాదు. తనను తాను రక్షించుకు నేందుకూ కాదు. దైవం ఏది సరైన నిర్ణయమనుకుంటే దానినే అమలు చేయాలని కోరుకోవడమే ఆ సక్షణాల్లో స్వామి ఆలోచన. ఈశ్వరుడిని గరళకంఠుడంటారు. క్షీరసాగర మధన సమయాన వెల్లుబికిన హాలాహలాన్ని మింగిన శులాయుదుడు శివుడు విషపు నాగులను చంకనెత్తుకున్నా చిన్మయముద్ర అతనికే సాధ్యం. అలాంటి పరమేశ్వర అంశతో పుట్టిన స్వామి వారిని తాచుపాము కుడితే మాత్రం జరిగే నష్టమేంటి. బహుశా ఆ పాము తనను ప్రేమతో కుట్టి ఉంటుంది. గానీ క్రోధంతో కాదని స్వామి చెబుతుంటే విన్నవారంతా విస్తుపోయారు. స్వామి సుబ్రహ్మణ్యేశ్వరుని పరతత్వానికి ప్రతీక గనుకే ఇలాంటి సంఘటనలన్నీ చోటుచేసుకున్నాయని ఇప్పటికీ భక్తజనం విశ్వసిస్తుంటారు.

**శారదా పీఠం.. పరమేశ్వర సంకల్పం**

శ్రీ శారదాపీఠం నెలకొల్పే కార్యక్రమం కూడా ఈశ్వర సంకల్పంగానే జరిగింది. అంతా దైవికంగాం సాగింది. స్వామి మనసులో శారదాపీఠం తలపులు రాగానే ఆయన శిష్యులు కొందరు హైదరాబాద్‌లో శారదామాత విగ్రహ ప్రతిష్ఠ చేసేందుకు తప్పక రావాలంటూ శుభస్వాగతం పలికారు. అక్కడ నెలకొల్పిన శారదా అమ్మవారి ప్రతిమను స్వామి కరకమలాల మీదుగా ఆవిష్కరించాలనేది వారి యోచన. ఇందుకు సరేనన్న స్వామి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి విశాఖ చేరుకున్నారు. వెనువెంటనే ఆయనలో కూడా శారదా దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్న లక్ష్యం ఏర్పడింది. వెనువెంటనే విగ్రహాల తయారీలో అందెవేసిన చేయిగా ప్రఖ్యాతమైన గణపతి స్థపతికి కబురంపారు. దైవమే తన వద్దకు దూతను పంపించి కోరిక వెలిబుచ్చినట్లుగా తోచింది. గణపతికి రెక్కలు కట్టుకుని చినముషిడివాడలోని స్వామి కుటీరానికి చేరుకున్నారు. ముకుళిత హస్తాలతో స్వామి సన్నిధిలో నిలుచున్నారు. మౌనముద్రలో ఉన్న స్వామి కల్లు తెరిచే సరికి గండశిలలను దేవతామూర్తులుగా క్షణాల్లో మార్చగల స్థపతి ఎదురుగా కనిపించాడు. స్వామి తన మనసులోని మాటలు క్లుప్తంగా చెప్పారు. ఆ శిల్పాచార్యుడు నమోనమః అన్నాడు. ఈ బాధ్యత తనకు పూర్వ జన్మ సుకృతం వల్ల సంప్రాప్తమైందని సంరపడ్డారు. తెల్లకాగితాలు కొన్ని తెచ్చిమ్మన్నారు. నల్ల సిరాబుడ్లు, పాళీలు, పెన్సిళ్లు అడిగాడు. వాటిని అందివ్వగానే చకచకా బొమ్మలు గీసేసాడు. శారదా పీఠానికి అలా రూపకల్పన జరిగింది. వాస్తు, ఆగమ పండితులు సూచనలు చేశారు. ఎక్కడ ఏ నిర్మాణం జరగాలో శాస్త్రోక్తంగా వెల్లడిచేశారు. అంతా బాగానే సాగుతోంది. కానీ చేతిలో ధనమే లేదు. శివుడే యాచకుడు. ఇంకా చెప్పాలంటే తొలి బిక్షువు. కాబట్టి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్వరూపానందేంద్ర వద్ద నిధులుంటాయని భావించే అవకాశం లేదు. పనులు మెల్లగా సాగుతున్నాయి. స్వరూపులు చిన్ముద్రతో ధ్యానం చేసుకుంటున్నారు. పీఠం ప్రతినిధులు, స్వామి శిష్యులు మాత్రం కాకరభీకరంగా తిరుగుతున్నారు. చిల్లిగవ్వలేదు. ఆలయ శంకుస్థాపనకు మరో 24 గంటల్లో ముహూర్తం. ఎలా.. ఇప్పుడెలాగా.. అందరికీ అదే ఆలోచన. ఈ లోగానే చల్లని కబురొకటి ఖండాంతరాలు దాటి మరీ వచ్చింది. కాలిఫోర్నియాలో ఉంటున్న అజ్ఞాత భక్తుడొకరులభ రూపాయలు పంపించారు. అందరూ విస్మయానికి లోనయ్యారు. విశాఖపట్నం పోర్టు ట్రస్ట్‌లో పని చేస్తున్న మరో భక్తుడు ఇంకో లక్ష జతచేశారు. అక్కడ చేరిన కొందరు దాతలు ఈ మొత్తానికి 50 వేలు కలిపారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్వామికి అంతకు ముందూ దిగుల్లేదు. ఇప్పుడూ దిగుల్లేదు. రేపూ దిగులుండదు. కారణం వారు కారణ జన్ములు. దైవస్వరూపులు. ఇదే భక్తుల విశ్వాసం.

**శ్రీచరణుల చాతుర్మాస్య దీక్షా మహోత్సవములు**

-- 1996 జూలై నుండి శ్రీశైల మహాక్షేత్రంలో కంచిమఠం నందు చాతుర్మాస్య దీక్ష ప్రారంభించారు.

-- 1997 జూలై నుండి చాతుర్మాస్య దీక్ష చినముషిడివాడలో ప్రారంభించారు.

-- 1998 జూలైలో శ్రీ శారదా పీఠంలో చాతుర్మాస్య దీక్ష ప్రారంభించారు.

-- 1999 జూలై నెలలో శ్రీ శారదా పీఠంలో చాతుర్మాస్య దీక్ష ప్రారంభించారు.

-- 2000 జూలై నుండి చాతుర్మాస్య దీక్ష శ్రీ శారదాపీఠంలో గావించారు.

-- 2001 జూలైలో చాతుర్మాస్య దీక్ష శ్రీ శారదాపీఠంలో గావించారు.

-- 2002 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష ముంబయి మాతుంగలో గావించారు.

-- 2003 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష ముంబయి చెంబూరులో గావించారు

-- 1.7 . 2004 నుండి 28.9.2004 వరకు చాతుర్మాస్య దీక్ష విశాఖ శ్రీ శారదా పీఠంలో గావించారు.

-- 2005 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో గావించారు.

-- 2006 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష విశాఖ శ్రీ శారదా పీఠంలో గావించారు

--2007 జూలై నెలలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి నుండి సెప్టెంబర్ నెల భాద్రపద పౌర్ణమి వరకు చాతుర్మాస్య దీక్షను హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో గావించారు.

-- 2008 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష హరిద్వార్ క్షేత్రంలో గావించారు.

-- 2009 జూలై నుండి సెప్టెంబర్ వరకు కాశీలో చాతుర్మాస్య దీక్ష గావించారు.

-- 2010 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష శ్రీ శారదాపీఠ శాఖా భవనం రుషీకేశ్‌లో గావించారు.

-- 15.7.2011 నుండి 12.9.2011 వరకు రుషీకేశ్‌లో చాతుర్మాస్య దీక్షలు చేసి భగవద్గీత ఉపదేశ సాహస్రి ప్రవచనం గావించారు.

-- 2012 జూలై నెలలో చాతుర్మాస్య దీక్ష రుషీకే శ్‌లో మాండూక్యోపనిషత్‌లో రెండు ప్రకరణములు ఉపదేశము గావించారు.

-- 22,7,2013 నుండి 22.9.2013 వరకు రుషీకేశ్ నందు చాతుర్మాస్య దీక్ష మాండూక్యోపనిషత్ భాష్య ప్రవచనం గావించారు.

-- 12.7.2014 నుండి 9.9.2014 వరకు రుషీకేశ్ నందు చాతుర్మాస్య దీక్షలో తైత్రీయ ఉపనిషత్ ప్రవచనం గావించారు.

-- 31,7.2015 నుండి 8.10.2015 వరకు రుషీకేశ్‌లో 6వ పర్యాయం చాతుర్మాస్య దీక్ష సమకాలంలో చాందోగ్యంలో తత్వమశి ప్రకరణం ఉపదేశించారు.

-- 2016లో రుషీకేశ్‌లో చాతుర్మాస్య దీక్షను గావించి బదరీ, కేదార్‌నాథ్‌లను దర్శించి విశాఖ శారదా పీఠానికి చేరుకున్నారు.

**శ్రీ స్వామి వారి అవిశ్రాంత కృషితో చేపట్టిన అనేక కార్యక్రమాలలో కొన్ని మచ్చుతునకలు**

1994: ఏప్రిల్ 1వ తారీఖు నుండి పూజ్య స్వామీజీ బ్రహ్మచారిగా ఉన్నపుడు రుషీకేశ్ ప్రాంతం నుండి కేదార్‌నాథ్, బదరీనాథ్ పాదయాత్ర చేశారు.

1995: ఏప్రిల్ 5వ తారీఖు నండి రుషీకేశ్ నుండి కేదార్, బదరీ, గంగోత్రి, యమునోత్రి వరకు 1600 కి.మీ. అడవి మార్గమున పాదయాత్ర చేశారు.

1996: పూజ్య స్వామీజీ మార్చి నెలలో కర్ణాటక మత్తూరు గ్రామంలో శ్రీ అద్వైతానందేంద్ర సరస్వతీ స్వామి వారి దగ్గర సన్యాసం స్వీకరించి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిగా యోగపట్టా పొందారు. నవంబర్ నెలలో తమిళనాడులోని ప్రముఖమైన సుబ్రహ్మణ్య స్వామి దివ్యక్షేత్రములను పాదయాత్రతో సందర్శించారు.

1997: ఆగస్టు 4వ తారీఖున చినముషిడివాడలో శ్రీ ఆదిశంకర విగ్రహాన్ని ఆవిష్కరించారు.

1998: శ్రీ శారదా దేవి అమ్మవారి ఆలయానికి శంకుస్థాపన చేసి శ్రీ శారదాపీఠాన్ని తీర్చిదిద్దారు.

1999: 27.01.1999న శ్రీ శారదాంబ భగవత్పాదుల విగ్రహ ప్రతిష్ఠ గావించారు.

2.9.1999 శ్రీ వనదుర్గ ప్రతిష్ఠ గావించారు.

11.10.99న శ్రీ శారదా పీఠంలో మొట్టమొదటి సారిగా శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభమయ్యాయి.

19.11.1999న హిందూ ధర్మ పరిరక్షణకు యువత నడుం బిగించాలని పూజ్య స్వామీజీ పిలుపునిచ్చారు.

15.12.1999న మొట్టమొదటిసారిగా హంపీ విరూపాక్ష పీఠాధిపతులు పీఠానికి విచ్చేశారు.



2000

శ్రీ శారదాపీఠంలో శ్రీ దక్షిణామూర్తి ప్రతిష్ఠ జరిగింది.

2001

04.09.2001 నుండి 14.10.2001 వరకు పిఠాపురం నుండి అమరావతి వరకు 625 కి.మీ. పంచారామ పాదయాత్ర గావించారు. హిందూ మత పరిరక్షణ, ధర్మపోరాటం ఈ పాదయాత్రలో భాగంగా జరిగింది.

2002

25.12.2002 నుండి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని తొమ్మిది ప్రాంతాలలో 55 రోజుల పాటు హిందూ మత ధర్మ పరిరక్షణకై జైత్రయాత్ర చేశారు.

2003

17.07.2003లో అన్ని మతాల వారితో సర్వమత సమ్మేళనం ప్రారంభించారు.

2004

18.07.2004న అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి ఎస్.పి. మరియు కొంతమంది అభ్యర్థన మేరకు వరుణ యాగం నిర్వహించారు. దాని ఫలితంగా కుంభవృష్టి కురిసింది. ఇది వరుణ యాగమా? మేఘ మథనమా అని మీడియా వర్ణించింది.

2005

21.06.2005న హిందూ ధర్మాచార్య మండలి ఏర్పాటు చేసి పీఠాధిపతులు అందరూ కలిసి శ్రీ స్వామి వారిని దర్శించి చర్చించి ఆశీస్సులు అందుకున్నారు.

2006

14.12.2006న రామసేతు పరిరక్షణ తొలగింపు ప్రయత్నాలకు నిరసనగా ఆందోళన.

2007

ఉభయ గోదావరి జిల్లాలో భక్తులు, దళితులు శ్రీ స్వామ వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు.

2008

09.10.2008న కంచిపీఠాధిపతులు జయేంద్ర సరస్వతి స్వామి వారి శ్రీ శారదా పీఠానికి విచ్చేశారు.

2009

అక్టోబర్ దేవాదాయ శాఖలో గల దేవాలయములు యొక్క దేవుళ్ల ఆవరణములకు దిక్కెవరు? అనే నినాదంతో వాటి రక్షణకు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు. హిందూ దేవాలయాలలో అన్యమత ఉద్యోగస్తులు ఉండరాదని ఉద్యమం చేశారు.

2010

మే నెలలో స్వామి వారిపై ఒక ప్రైవేట్ ఛానల్ జరిపిన దుష్ప్రచారాన్ని ఖండించి స్వామి వారు నిజాయితీని నిరూపించుకున్నారు.

2011

4.11.2011 నుండి 8.12.2012 వరకు శ్రీ సుబ్బరామిరెడ్డి నిధులతో లోక కల్యాణం కోసం అతిరుద్ర, చండీయాగం జరిపించారు.

2012

9.5.2012 అరకు నుండి 500మంది గిరిజనులను విశాఖ నుండి రైలులో తిరుపతి పంపించారు.

2013


20.12.2013 శ్రీ స్వామి వారి ఆధ్వర్యంలో తిరుపతిలో పలువురు పీఠాధిపతులు స్వామీజీలతో తిరుపతిలో నిర్మిస్తున్న ఇస్లామిక్ విశ్వవిద్యాలయాన్ని తొలగించాలని హిందూ గర్జన సభ నిర్వహించారు.

2014

23.11.2014 నుండి 27.11.2014 వరకు లోక కల్యాణార్థం అతిరుద్ర మరియు శత చండీయాగములు శ్రీ శారదా పీఠ ప్రాంగణమునందు నిర్వహించారు.


15,11, 2015 శ్రీ స్వామి వారి జన్మదిన సందర్భంగా ప్రతీ సంవత్సరం వలే వేలాదిమందికి అన్న, వస్త్రదానం నిర్వహించారు.










VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com